**WANTED**

**జిల్లాల వారీగా ఉమ్మడి జిల్లా బ్యూరోలు/ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ / మండల రిపోర్టర్లు కావలెను.**

తెలంగాణ అస్తిత్వానికి మార్గదర్శిగా, ప్రజా గొంతుకగా మీ ముందుకు వస్తున్న "వారధి తెలుగు దినపత్రిక" లో పనిచేయుటకు ఉమ్మడి జిల్లా బ్యూరోలు/ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ /మండల రిపోర్టర్లు ను ఆహ్వానిస్తోంది. అనుభవం, తెలుగు భాషపై పట్టు ఉన్న వారు.. ఆసక్తి గల వారు సంప్రదించవచ్చు.

**సంప్రదించాల్సిన నెంబర్లు:**
**9492580091**



Facebook.varadhinews

# విశ్వ వారధి

తెలుగు దిన పత్రిక

www.varadhinews.com

సంపుటి:1
సంచిక:36
బుధవారం,
09.10.2024


## అమెరికాపై అణుబాంబులు వేస్తాం

2 లో

- మమ్మల్ని రెచ్చగొడితే ఊరుకునేది లేదు
- ఉత్తర కొరియా అధినేత కిమ్ వార్నింగ్



# త్వరలో భారీ ఉద్యోగ నోటిఫికేషన్

- విద్యుత్ శాఖలోని ఖాళీలన్నీ భర్తీ
- ఒక్క నిమిషం కూడా కరెంటు పోనివ్వం
- త్వరలో రైతులకు సోలార్ పంపుసెట్లు
- దసరాలోపే ఫీజు రీయిబర్స్‌మెంట్, స్కాలర్ షిప్ బకాయిల విడుదల
- నేడు టీచర్లకు నియామకపత్రాలు
- డిప్యూటీ సీఎం భట్టి విక్కమార్క

**దసరాలోపే పెండింగ్ బకాయిలు విడుదల**

విద్యుత్ సిబ్బంది, అధికారులు పొలం బాట పట్టాలని, ఎక్కడా విద్యుత్ సమస్య లేకుండా డిప్యూటీ సీఎం ఆదేశించారు. ఇటీవల వరదలకు తీవ్రంగా నష్టపోయిన ప్రజలను ఆదుకొనేందుకు అన్ని చర్యలు చేపట్టామన్నారు. వరదల సమయంలో విద్యుత్ సిబ్బంది తీవ్రంగా శ్రమించారని, వారందరికీ అభినందనలు తెలిపారు. దసరా కంటే ముందు ఫీజు రీయంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు, పెండింగ్ బకాయిలు విడుదల చేస్తామని భట్టి విక్రమార్క తెలిపారు.



**వారధి, స్టేట్ బ్యూరో:**
తెలంగాణ నిరుద్యోగులకు త్వరలో మరో గుడ్ న్యూస్ అందనుంది. విద్యుత్ శాఖలో ఉద్యోగాల భర్తీకి త్వరలో భారీ నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. విద్యుత్ శాఖలో ఉన్న ఖాళీలన్నింటినీ త్వరలో భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. మంగళవారం ఖమ్మం, వరంగల్ విద్యుత్ శాఖ అధికారులతో భట్టి విక్రమార్క సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో పదేళ్లుగా నిలిచిన పదోన్నతులను పూర్తి చేశామన్నారు. రాష్ట్రంలో ఒక్క నిమిషం కూడా విద్యుత్ సరఫరా నిలిచిపోకుండా చూస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. రైతులకు సోలార్ సిస్టమ్ కూడా అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రజలు 1912 నంబర్‌కు కాల్ చేయాలని సూచించారు. రాష్ట్రాభివృద్ధిలో విద్యుత్ సిబ్బంది, అధికారుల పాత్ర చాలా కీలకమని స్పష్టం చేశారు. వ్యవసాయ పంపు సెట్లను నెల రోజుల్లోనే అందిస్తామని ప్రకటించారు.

**విద్యుత్ శాఖకు స్టాఫ్ కాలేజీ**
విద్యుత్ శాఖకు కూడా స్టాఫ్ కాలేజీ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని భట్టి విక్రమార్క అభిప్రాయపడ్డారు. ప్రపంచ వ్యాప్తంగా విద్యుత్ రంగంలో వస్తున్న సంస్కరణలు, మార్పులను ఈ కాలేజీలో నేర్పించాలన్నారు. పొలాల్లో విద్యుత్ స్తంభాలు ఒరిగిపోకుండా చూడాలని సిబ్బందికి సూచించారు. ఎక్కడ ప్రమాదాలు జరగకుండా చూడాలన్నారు. పదేళ్లలో పెండింగ్‌లో ఉన్న ప్రమోషన్ లు ఇచ్చామన్నారు. విద్యుత్ శాఖలోని ఖాళీలను గుర్తించి భర్తీ చేస్తామన్నారు.

**నేడు టీచర్లకు నియామక పత్రాలు**
తెలంగాణలో 2024 డీఎస్సీ ద్వారా కొత్తగా ఎంపికైన ఉపాధ్యాయ అభ్యర్థులకు నేడు నియామక పత్రాలు ఇవ్వనున్నారు. హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియామక పత్రాలను ఇవ్వనున్నట్లు సీఎస్ శాంతికుమారి వెల్లడించారు. బుధవారం సాయంత్రం 4 గంటలకు ఈ కార్యక్రమం జరగనుంది. దీనికి సంబంధించిన ఏర్పాట్లపై ఇటీవల సీఎస్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. టీచర్ పోస్టుల భర్తీలో సర్టిఫికెట్ వెరిఫికేషన్ కోసం మొత్తం 25,924 మందికి అవకాశం కల్పించారు. కానీ.. 24,466 మంది హాజరయ్యారు. 1,458 మంది రాలేదు. టీచర్ పోస్టులకు పోటీపడిన వారిలో అధిక శాతం మంది మహిళలే ఉన్నారు.పోస్టులు ఖాళీగా ఉండే పరిస్థితిని నివారించేందుకు మొదట ఎస్ఏ విభాగంలో 1:1 నిష్పత్తిలో జాబితా విడుదల చేయడానికి విద్యాశాఖ అధికారులు ఏర్పాట్లు చేశారు. స్కూల్ అసిస్టెంట్ తర్వాత ఎస్‌జీటీకి ఎంపికైన వారికి సంబంధించిన జాబితా విడుదల చేయనున్నారు. మొదటి జాబితాలో ఉన్న వారెవరైనా రెండో దానిలోనూ ఉంటే.. ఆ పేరును తొలగించి తర్వాత మెరిట్‌లో ఉన్న వారిని చేర్చనున్నారు. ఇందుకోసం సాఫ్ట్‌వేర్‌ను కూడా సిద్ధం చేశారు.

## మంత్రి కొండా సురేఖపై క్రిమినల్ చర్యలు తీసుకోండి

- మా కుటుంబాన్ని బజారుకీడ్చారు
- పరువు ప్రతిష్ఠలకు భంగం కలిగించారు
- నా కుమారుడి విడాకులపై అసభ్యకర వ్యాఖ్యలు
- సినీ రంగంలో మా ఫ్యామిలీకి పేరు ప్రతిష్టలు
- రాజకీయ దురుద్దేశంతోనే ఈ వ్యాఖ్యలు
- కోర్టులో స్టేట్‌మెంట్ ఇచ్చిన నాగార్జున
- కుటుంబంతో సహా కోర్టుకు హాజరు



**వారధి, స్టేట్ బ్యూరో:**
మంత్రి కొండా సురేఖపై సినీ నటుడు నాగార్జున పరువు నష్టం దావా దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ పిటిషన్ పై విచారణ చేపట్టిన నాంపల్లి కోర్టు.. మంగళవారం హీరో నాగార్జున వాంగ్మూలం నమోదు చేసింది. తన కుమారుడు నాగచైతన్య, సమంత విడాకుల వ్యవహారం, తన కుటుంబంపై మంత్రి కొండా సురేఖ అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారని సినీ నటుడు నాగార్జున కోర్టుకు తెలిపారు. ప్రత్యర్థులను విమర్శించే క్రమంలో మంత్రి కొండా సురేఖ... హీరో నాగార్జున, నాగచైతన్య, సమంతల పేర్లను ప్రస్తావించారు. కొండా సురేఖ వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి.ఈ నేపథ్యంలో మంత్రి కొండా సురేఖపై నాంపల్లి కోర్టులో క్రిమినల్ పరువు నష్టం దావా వేశారు హీరో నాగార్జున. తమ కుటుంబ గౌరవాన్ని, ప్రతిష్ఠను దెబ్బతీసేలా సురేఖ నిరాధార ఆరోపణలు చేశారనని, ఆమెపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని పిటిషన్‌లో కోరారు. ఈ పిటిషన్ విచారణ

2 లో

## ఎస్సీ వర్గీకరణపై ఏకసభ్య కమిషన్..

- రిటైర్డ్ జడ్జి నేతృత్వంలో ఏర్పాటు
- లీగల్ చిక్కులు రాకుండా ప్రణాళిక
- 2011 జనాభా లెక్కల ప్రకారమే వర్గీకరణ
- ప్రభుత్వానికి కేబినెట్ సబ్ కమిటీ సిఫార్సు
- త్వరలో జిల్లాల్లో ప్రజాభిప్రాయ సేకరణ
- నేడు రాష్ట్రవ్యాప్త నిరసనలకు ఎమ్మార్పీఎస్ పిలుపు
- వర్గీకరణ లేకుండా టీచర్ల నియామకం దుర్మార్గం
- సర్కారుపై మందకృష్ణ మాదిగ ఆగ్రహం



**న్యాయపరమైన చిక్కులు రాకుండా జాగ్రత్తలు**

కమిషన్ నియామకంలో అడ్వకేట్ జనరల్ సూచనలను ముందుగానే పరిగణనలోకి తీసుకోవాలని కేబినెట్ సబ్ కమిటీ అధికారులకు సూచించింది. ఇద్దరు లేదా ముగ్గురు సభ్యుల కమిషన్ కంటే ఏకసభ్య కమిషన్ అయితేనే, నిర్ణయాలు తీసుకోవటం సులభంగా ఉంటుందని, చట్టపరంగా, న్యాయపరమైన సమస్యలు రాకుండా చూడటం సులభమని కేబినెట్ సబ్ కమిటీ అభిప్రాయపడింది.

**వారధి, స్టేట్ బ్యూరో:**
తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ అమలుకు ఏక సభ్య కమిషన్ ఏర్పాటు చేయాలని మంత్రివర్గ ఉపసంఘం రాష్ట్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. మంగళవారం సచివాలయంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగిన నాలుగవ కేబినెట్ సబ్ కమిటీ సమావేశంలో మంత్రులు దామోదర రాజనరసింహ, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, సీతక్క, పొన్నం ప్రభాకర్‌లు హాజరయ్యారు. అడ్వకేట్ జనరల్ న్యాయ సలహా మేరకు వీలున్నంత త్వరగా కమిషన్ ఏర్పాటు చేయాలని కేబినెట్ సబ్ కమిటీ ప్రభుత్వానికి సిఫారసు చేసింది. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి,అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి, బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, రాష్ట్ర ప్రభుత్వ యస్.సి అభివృద్ధి శాఖా ప్రత్యేక కార్యదర్శి శ్రీధర్, ఐ.ఏ.యస్ అధికారులు బుర్రా వెంకటేశం,లోకేష్ కుమార్, దానకిశోర్, టి.కే.శ్రీదేవి తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. తదితరులు పాల్గొన్నారు.

**2011 లెక్కల ప్రకారమేనన్న మంత్రి**
ఎస్సీ వర్గీకరణ విషయంలో ఇప్పటికే అధికారుల బృందం తమిళనాడు, పంజాబ్ రాష్ట్రాలలో పర్యటించి అధ్యయనం చేసిందని,

2 లో



## ప్రజల విశ్వాసం మాపైనే..

- జమ్మూలోనూ అధిక సీట్లు సాధించాం
- హర్యానాలో బీజేపీది చారిత్రాత్మక విజయం
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు

**వారధి, స్టేట్ బ్యూరో:**
జమ్మూ ప్రాంతంలో బీజేపీ విజయం చరిత్రాత్మకమని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. , గతంలో కంటే ఎక్కువ సీట్లు, ఓట్లు

2 లో

## 1వ తేదీ జీతాలు ఉత్తదే..!

- పండుగ సమయంలోనూ జీతాలివ్వరా..?
- ఇదేనా ప్రజా పాలన..?
- వృద్ధులకు పెన్షన్ ఎగ్గొట్టిన ఘనత కాంగ్రెస్‌దే
- రేవంత్ రెడ్డి గ్యారెంటీ.. గోల్ మాల్‌గ్యారెంటీ
- సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు నీళ్ల చారుతో అన్నం
- హరీష్ రావు ఆగ్రహం



**వారధి, స్టేట్ బ్యూరో:**
ఒకటవ తేదీన జీతాలు ఇస్తున్నామని ప్రభుత్వం చెబుతోంది కానీ, ఆచరణలో జరగడం లేదన్నారు మాజీ మంత్రి హరీష్ రావు. రేవంత్ సర్కార్ పండుగ పూట జీతాలు ఇవ్వక ఉద్యోగుల ఉసురు పోసుకుంటోందని మండిపడ్డారు. మూసీ కోసం లక్ష 50 వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టే మీరు జీతాలు ఇవ్వరా అంటూ ప్రశ్నించారు. వృద్ధులకు 2 నెలల పెన్షన్ ఎగ్గొట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని, రేవంత్ రెడ్డి కాంగ్రెస్ గ్యారెంటీ అంటే గోల్డెన్ గ్యారెంటీ అన్నారు కానీ, అది గోల్ మాల్, గోబెల్స్ గ్యారెంటీగా మారిందని విమర్శించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో మందులు కూడా దొరకడం లేదని, హాస్టళ్లలో విద్యార్థులు నీళ్ల చారుతో అన్నం తింటున్నారని ఆరోపించారు. హరీష్ రావును కలిసిన తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ,

2 లో



## కులగణన షురూ..!

- మంత్రి పొన్నం నేతృత్వంలో కీలక సమావేశం
- విధివిధానాల తయారీకి నిర్ణయం
- దసరా తర్వాత ప్రారంభించే చాన్స్
- నెల రోజుల్లోనే ప్రక్రియ పూర్తి చేసేలా ప్రణాళిక
- కొత్త రిజర్వేషన్లతోనే స్థానిక ఎన్నికలు
- రేవంత్ సర్కార్ దూకుడు

2 లో

# నీకొకటి.. నాకొకటి..

- హర్యానాలో బీజేపీ, కశ్మీర్‌లో కాంగ్రెస్ విజయభేరి
- రెండు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు విడుదల
- హర్యానాలో వరుసగా బీజేపీకి మూడోసారి అధికారం
- 90 స్థానాల్లో 48 చోట్ల విజయకేతనం
- 37 సీట్లు కైవసం చేసుకున్న కాంగ్రెస్ పార్టీ
- ఐఎన్ఎల్‌డీ, ఇతరులు 5 స్థానాల్లో గెలుపు
- జమ్ముకశ్మీర్‌లో కాంగ్రెస్ కూటమి విజయం
- 42 సీట్లతో అతిపెద్ద పార్టీగా అవతరించిన ఎన్సీ
- 6 సెగ్మెంట్లలో కాంగ్రెస్ అభ్యర్థుల విజయం
- మ్యాజిక్ ఫిగర్ కన్నా రెండు సీట్లు ఎక్కువ
- 29 సీట్లు సాధించిన బీజేపీ
- 10 స్థానాల్లో ఇతరుల విజయం
- మూడు స్థానాలకే పరిమితమైన పీడీపీ
- సీఎం ఒమర్ అబ్దుల్లా ఫైనల్
- రెండు రాష్ట్రాల్లోనూ ఖాతా తెరవని ఆప్

*జమ్మూకశ్మీర్, హర్యానా రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు మంగళవారం విడుదలయ్యాయి. కశ్మీర్‌లో ఎన్సీ–కాంగ్రెస్ కూటమి విజయఢంకా మోగించగా, హర్యానాలో బీజేపీ విజయకేతనం ఎగురవేసింది. ఇటీవల విడుదలైన ఎగ్జిట్ పోల్స్‌ను తారుమారు చేస్తూ హర్యానాలో బీజేపీ మూడోసారి అధికారాన్ని చేజిక్కించుకుంది. అలాగే ఆర్టికల్ 370 రద్దు తర్వాత జమ్మూకశ్మీర్‌లో జరిగిన ఎన్నికల్లో ఎన్సీ–కాంగ్రెస్ కూటమి విజయం సాధించింది. 42 సీట్లతో అతి పెద్ద పార్టీగా ఎన్సీ అవతరించింది. ఒమర్ అబ్దుల్లా త్వరలో సీఎంగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. అలాగే హర్యానాలోని జులానాలో వినేశ్ ఫొగాట్ ఘనవిజయం సాధించింది. సీఎంగా సైనీ కొనసాగే అవకాశాలున్నాయి.*



**వారధి న్యూస్, న్యూఢిల్లీ:**
హర్యానాలో మరోసారి కమలం విజయం సాధించింది. ఎగ్జిట్ పోల్స్ అంచనాలను తలకిందులు చేస్తూ బీజేపీ ముచ్చటగా మూడోసారి అధికారాన్ని చేజిక్కుంచుకుంది. మొత్తం 90 అసెంబ్లీ నియోజకవర్గాలు గానూ 48 స్థానాలు గెలుచుకొని బీజేపీ హ్యాట్రిక్ కొట్టింది. ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్ 37 సీట్లు కైవసం చేసుకుంది. ఐఎన్ఎల్‌డీ రెండు స్థానాల్లో, ఇతరులు మూడు స్థానాల్లో గెలుపొందారు. ఆమ్ ఆద్మీ పార్టీ ఖాతానే తెరవలేదు. కౌంటింగ్ ఆరంభంలో ముందంజలో ఉన్న కాంగ్రెస్, కొద్ది సేపటికే రెండో స్థానానికే పరిమితమైంది.

**కాంగ్రెస్‌కు కలిసిరాని ప్రజా వ్యతిరేకత**
పదేళ్ల తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారం చేపడుతుందని ఎగ్జిట్ పోల్స్ అంచనా వేశాయి. కానీ ఫలితాలు మొత్తం తారుమారు అయ్యాయి. పదేళ్ల పాలనలో బీజేపీపై నెలకొన్న ప్రభుత్వ వ్యతిరేకత, రైతు చట్టాల నిరసనలు, రెజ్లర్ల ఆందోళనలు, జాట్‌ల అసంతృప్తి వంటి అంశాలు రాజకీయ అస్త్రాలుగా మారినా అవి కాంగ్రెస్‌ను గెలుపు దిశగా నడిపించలేకపోయాయి. జాట్‌లు, ఎస్సీ ఓటర్లు 40శాతం ఉన్నా, కాంగ్రెస్‌కు కలిసిరాలేదు. రైతులకు కనీస మద్దతు ధర వంటి ఏడు గ్యారంటీలతో వరాలు జల్లు కురిపించినా ఆశించిన ప్రయోజనం లేకుండా పోయింది. ఎలాగైనా అధికారం చేపట్టాలని భావించిన కాంగ్రెస్‌కు

2 లో



## గీతాభూమిలో అభివృద్ధిదే విజయం

- ప్రజలు సరికొత్త చరిత్ర లిఖించారు
- కాంగ్రెస్‌కు నో ఎంట్రీ బోర్డులే
- ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు

**వారధి న్యూస్, న్యూఢిల్లీ:**
గీతాభూమి (హర్యానా)లో సత్యం, అభివృద్ధి, సుపరిపాలన విజయం సాధించాయని ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. జమ్ముకశ్మీర్ ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగడం భారత రాజ్యాంగ, ప్రజాస్వామ్య విలువల విజయంగా అభివర్ణించారు. హరియాణా, జమ్మూకశ్మీర్ ఫలితాల

2 లో

విశ్వ వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com



# మంత్రి కొండా సురేఖపై క్రిమినల్ చర్యలు తీసుకోండి



**తరువాయిభాగం**
చేపట్టిన నాంపల్లి కోర్టు తమ ఎదుట హాజరై వాంగ్మూలం ఇవ్వాలని హీరో నాగార్జునను కోరింది. దీంతో హీరో నాగార్జున తన సతీమణి అమల, కుమారుడు నాగచైతన్యతో కలిసి మంగళవారం నాంపల్లి కోర్టుకు వచ్చారు.

**నాగార్జున ఏం చెప్పారంటే?**
ఈ పిటిషన్ ఎందుకు దాఖలు చేశారని హీరో నాగార్జునను కోర్టు ప్రశ్నించింది. మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు తమ కుటుంబ పరువు, మర్యాదలకు నష్టం కలిగించాయని ఆయన కోర్టుకు వాంగ్మూలం ఇచ్చారు. ఆమె రాజకీయ దురుద్దేశంతోనే తనపై ఇలాంటి వ్యాఖ్యలు చేశారన్నారు. ఈ వ్యాఖ్యలు అన్ని న్యూస్ ఛానళ్లు, వార్తా పత్రికల్లో వచ్చాయని తెలిపారు. తమ కుటుంబంపై అసత్య ఆరోపణలు చేసిన కొండా సురేఖపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోర్టును కోరారు. నాగార్జున వాంగ్మూలాన్ని నాంపల్లి కోర్టు రికార్డు చేసింది.

**కొండా సురేఖ ఏమన్నారంటే?**
అక్టోబర్ 2వ తేదీన హైదరాబాద్‌లో లంగర్ హౌజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో బాపు ఘాట్ వద్ద మంత్రి కొండా సురేఖ అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేశారని హీరో నాగార్జున పిటిషన్‌లో వివరించారు. బీఎన్ఎస్ సెక్షన్ 356 కింద పరువు నష్టం దావా దాఖలు చేశారు. 'నాగచైతన్య డివోర్స్ 100 శాతం కేసీఆర్, కేటీఆర్ చేయబట్టే అయ్యింది. ఎందుకంటే.. ఎన్ కన్వెన్షన్ హాల్‌ను కూల్చవద్దు అంటే.. సమంతను నా దగ్గరకు పంపాలని అని చెప్పి కేటీఆర్ డిమాండ్ చేశారు. సమంతను వెళ్లమని చెప్పి నాగార్జున వాళ్లు ఫోర్స్ చేశారు. సమంత నేను వెళ్లను అనింది. వెళ్లను అని చెబితే.. వింటే విను.. లేకపోతే వెళ్లిపో అని విడాకులు ఇచ్చారు' అని కొండా సురేఖ వ్యాఖ్యానించినట్టు నాగార్జున తన పిటిషన్‌లో ప్రస్తావించారు. మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలపై సినీ ప్రముఖులు, రాజకీయ నేతలు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో ఆమె తన వ్యాఖ్యలు వెనక్కి తీసుకుంటున్నట్లు తెలిపారు.

# అమెరికాపై అణుబాంబులు వేస్తాం

**మమ్మల్ని రెచ్చగొడితే ఊరుకునేది లేదు**
**ఉత్తర కొరియా అధినేత కిమ్ వార్నింగ్**



**వారధి న్యూస్, న్యూఢిల్లీ:**
దక్షిణ కొరియా, అమెరికాలపై అణుబాంబులు ప్రయోగిస్తామని ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్ హెచ్చరించారు. రెండు దేశాలు ఉత్తర కొరియాను యుద్ధానికి రెచ్చగొడుతున్నాయని, కొరియా ద్వీపకల్పంలో శత్రుత్వాన్ని ప్రోత్సహిస్తున్నాయని ఆరోపించారు. మంగళవారం ఆయన డిఫెన్స్ యూనివర్సిటీలో జరిగిన ఓ కార్యక్రమంలో ప్రసంగించారు. తన దేశ సార్వభౌమాధికారానికి ముప్పు కలిగించే ప్రయత్నం చేస్తే శత్రువులపై నార్త్ కొరియా సామర్థ్యాలన్నింటినీ ఉపయోగిస్తామని తెలిపారు. ఇందులో ఏ మాత్రం అనుమానం లేదని స్పష్టం చేశారు. ప్రస్తుత పరిస్థితిలో అణ్వాయుధాల ఉపయోగాన్ని తోసిపుచ్చలేమని తెలిపారు. ఉత్తర కొరియా అణు సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేయాలన్నారు. దక్షిణ కొరియా, యూఎస్‌లు అణు, వ్యూహాత్మక ప్రణాళిక ఆధారంగా తమ సైనిక కూటమిని పెంచుకోవడానికి ప్రయత్నిస్తున్నాయన్నారు. తమ దేశాన్ని అస్థిరపర్చేందుకు రెండు దేశాలు కుట్రలు చేస్తున్నాయని ఫైర్ అయ్యారు. కాగా, నార్త్ కొరియా అణ్వాయుధాలను ఉపయోగించినట్లయితే ఆ దేశ అంతానికి దారి తీస్తుందని దక్షిణ కొరియా అధ్యక్షుడు యున్ సుక్ యోల్ ఇటీవల హెచ్చరించారు. ఈ నేపథ్యంలోనే కిమ్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

# 1వ తేదీ జీతాలు ఉత్తదే..!



**తరువాయిభాగం**
పీజీ కాలేజేస్ మేనేజ్మెంట్ అసోసియేషన్ సభ్యులు కలిశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడం వల్ల జరుగుతున్న ఇబ్బందులను వివరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వంపై మండిపడ్డారు హరీష్ రావు.

**విద్యార్థుల జీవితాలతో ఆటలొద్దు..**
ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయకుండా, సుమారు 13 లక్షల మంది విద్యార్థుల జీవితాలను కాంగ్రెస్ ప్రభుత్వం అగమ్యగోచరంగా మార్చిందని విమర్శించారు. విద్యా వ్యవస్థ పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరికి ఇంతకు మించిన ఉదాహరణ లేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ.19 వేల కోట్లను ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం విడుదల చేసినట్టు గుర్తు చేశారు. ప్రతి ఏడాది సగటున క్రమం తప్పకుండా రూ.2 వేల కోట్లు విడుదల చేసిందని, కరోనా వంటి సంక్షోభ సమయంలోనూ ఆర్థిక సమస్యలు ఉన్నప్పటికీ కేవలం విద్యార్థుల భవిష్యత్తును, సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని చెల్లించినట్టు వివరించారు. దసరా, దీపావళి వేళ సిబ్బందికి జీతాలు కూడా చెల్లించలేకపోతున్నారని, సిబ్బంది నుండి తమపై విపరీతమైన ఒత్తిడి వస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా మొద్దు నిద్ర వీడి, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు హరీష్ రావు.



# ప్రజల విశ్వాసం మాపైనే..

**తరువాయిభాగం**
పొందామని తెలిపారు. జమ్మూలో 43 అసెంబ్లీ సీట్లలో బీజేపీ 29 స్థానాలు గెలుచుకుందన్నారు. కాంగ్రెస్ పార్టీ కేవలం ఒక్క సీటు మాత్రమే సాధించిందని పేర్కొన్నారు. జమ్మూ ప్రజలు మాతో ఉన్నారని మరోసారి నిరూపితమైందన్నారు. కేంద్ర పార్టీ నాయకత్వంలో జమ్మూకశ్మీర్ లో నాయకులు ఐకమత్యంతో కష్టపడి పనిచేశారన్నారు. జమ్మూకశ్మీర్ అసెంబ్లీలో గతంలో ఎప్పుడూ లేని విధంగా ఎక్కువ సీట్లలో బీజేపీ పార్టీ విజయం సాధించిందన్నారు. జమ్మూకాశ్మీర్ అభివృద్ధి కోసం ప్రజలతో కలిసి మరింత కష్టపడి పనిచేస్తామన్నారు. రాహుల్ గాంధీ ప్రజల్లో మోదీపై నమ్మకం, విశ్వాసాన్నికోల్పోయేలా ప్రసంగాలు ఇచ్చారని, వీటిని ప్రజలు నమ్మలేదన్నారు. ప్రధాని మోదీని చెడు చేసేందుకు రాహుల్ గాంధీ విదేశీ పర్యటనల్లో కూడా ప్రస్తావించారన్నారు. తొలి 100 రోజుల్లో చేసిన అభివృద్ధి ఫలితం హర్యానా, జమ్మూ కాశ్మీర్ ఎన్నికల్లో స్పష్టంగా కనిపిస్తోందన్నారు.

# కులగణన షురూ..!



**వారధి, స్టేట్ బ్యూరో:**
తెలంగాణలో సంచలన నిర్ణయాలతో దూసుకుపోతున్న రేవంత్ రెడ్డి సర్కార్.. ఇప్పుడు మరో ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని అమలు చేసేందుకు సిద్ధమవుతోంది. అసెంబ్లీ ఎన్నికల్లో చెప్పినట్టుగా.. తెలంగాణలో కులగణన నిర్వహించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తోంది. ఈ క్రమంలోనే.. కులగణన విధివిధానాలపై కసరత్తు షురూ చేసింది. మంగళవారం నాడు సచివాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ నేతృత్వంలో.. నిర్వహించిన సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నట్టు తెలుస్తోంది. ఈ సమావేశంలో బీసీ కమిషన్ ఛైర్మన్ నిరంజన్‌తో పాటు కమిషన్ సభ్యులు, ఉన్నతాధికారులు పాల్గొని.. పలు అంశాలపై చర్చించారు.

**రెండు రోజుల్లో విధివిధానాల రూపకల్పన**
బీసీ కులగణన విధివిధానాలను రూపొందించే ప్రక్రియను కేవలం నెల రోజుల్లోనే పూర్తి చేయాలని సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. ఇదే అంశంపై రెండు మూడు రోజుల్లోనే ప్రభుత్వం కీలక సమావేశం కూడా ఏర్పాటు చేయబోతున్నట్లు సమాచారం. ఇప్పటికే.. ఈ కులగణన కోసం అసెంబ్లీ సమావేశాల్లో కూడా తీర్మానం జరగ్గా.. అందులో భాగంగానే బీసీ కమిషన్, ఎస్సీ కమిషన్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అయితే.. కులగణన పూర్తయిన తర్వాతే రాష్ట్రంలో స్థానిక సంస్థ ఎన్నికలు నిర్వహించాలని సీఎం రేవంత్ రెడ్డి భావిస్తున్నట్టు సమాచారం. సర్పంచ్ ఎన్నికలు రోజురోజుకు ఆలస్యమవుతున్న నేపథ్యంలో.. ఇప్పటికే ఉన్న రిజర్వేషన్ల ప్రకారమే ఎలక్షన్లు నిర్వహించాలని కూడా ఓ ఆలోచన చేస్తున్నట్టు తెలుస్తోంది.

**కొత్త రిజర్వేషన్లతో స్థానిక ఎన్నికలు..**
ఒకవేళ కులగణన ప్రక్రియ వీలైనంత త్వరగా పూర్తయినట్టయితే.. కొత్త రిజర్వేషన్లతో ఎన్నికలకు వెళ్లాలని ప్రభుత్వం భావిస్తుండగా.. అది సాధ్యమయ్యే వాతావరణం కనిపించట్లేదు. కులగణన పూర్తయి.. కొత్త రిజర్వేషన్లతో ఎన్నికలకు వెళ్లాలంటే మాత్రం సర్పంచ్ ఎన్నికలు ఇంకా ఆసల్యం అయ్యే ఛాన్స్ ఉంది. ప్రభుత్వం అనుకుంటున్నట్టుగా 3 నెలల్లో కులగణన పూర్తి చేసినప్పటికీ.. ఎన్నికలు నిర్వహించేందుకు ఎంత కాదన్నా.. 6 నెలల సమయం పడుతుందని విశ్లేషకులు వివరిస్తున్నారు. మరి.. రేవంత్ రెడ్డి సర్కార్ దూకుడు చూస్తుంటే.. కులగణన పూర్తి చేసే ఎన్నికలకు వెళ్లాలని నిర్ణయించుకున్నట్టు తెలుస్తోంది. ఏం జరుగుతుందనే.. మరికొన్ని రోజులు వేచి చూడాల్సిందే.



# నీకొకటి.. నాకొకటి..

**తరువాయిభాగం**
ఓటమి తప్పలేదు. కానీ బీజేపీకి గట్టి పోటీ ఇచ్చింది.

**జమ్ముకశ్మీర్‌లో ఎన్‌సీ, కాంగ్రెస్ కూటమి విజయం**
ఆర్టికల్ 370 రద్దు తర్వాత జమ్ముకశ్మీర్‌లో తొలిసారి జరిగిన ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్ కాంగ్రెస్ కూటమి విజయం సాధించింది. మ్యాజిక్ ఫిగర్ కన్నా రెండు సీట్లు ఎక్కువగా గెలుచుకుంది. ఎన్‌సీ 42 చోట్ల, కాంగ్రెస్ 6 స్థానాల్లో విజయ దుందుభి మోగించాయి. బీజేపీ 29 సీట్లను సొంతం చేసుకుంది. పీడీపీ మూడు స్థానాలకు పరిమితమైంది. 10 స్థానాల్లో ఇతరులు గెలుపొందారు. అందులో ఒకరు ఆప్ అభ్యర్థి ఉన్నారు.
ఆర్టికల్ 370 రద్దు, కేంద్ర పాలిత ప్రాంతంగా మార్పు వంటి నిర్ణయాల నేపథ్యంలో జరిగిన ఎన్నికల్లో జమ్ము కశ్మీర్ ప్రజలు ఎన్‌సీకాంగ్రెస్ కూటమివైపే మొగ్గు చూపారు. పూర్తి స్థాయి రాష్ట్ర హోదా సాధనకు కృషి చేస్తామన్న వాగ్దానాన్ని నమ్మి ఆ రెండు పార్టీలకే పట్టం కట్టారు. పీడీపీ కూడా ఇలాంటి హామీలే ఇచ్చినా గతంలో బీజేపీతో జట్టు కట్టడం వంటి పరిణామాల నేపథ్యంలో ఆ పార్టీని నమ్మలేదు.
చరిత్రలో తొలిసారి జమ్ముకశ్మీర్ శాసనసభ ఎన్నికల్లో గెలుపొందింది ఆప్. దోడా నియోజకవర్గం నుంచి ఆప్ టికెట్‌పై పోటీ చేసిన మెహ్రాజ్ మాలిక్ బీజేపీ అభ్యర్థిపై గజయ్ సింగ్ రాణాపై 4,538 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. మొత్తానికి జమ్ముకశ్మీర్‌లో హంగ్ ఏర్పడుతుందని ఎగ్జిట్ పోల్స్ అంచనాలకు వేయగా, అందుకు భిన్నంగా ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి.



# గల్ఫ్ బాధితులకు ఆర్థిక సాయం

- **మృతుల కుటుంబాలకి రూ.5 లక్షలు**
- **మార్గదర్శకాలు విడుదల చేసిన ప్రభుత్వం**

**వారధి, స్టేట్ బ్యూరో:**
తెలుగు రాష్ట్రాల నుంచి ఉపాధి కోసం ఎంతో మంది గల్ఫ్ దేశాలకు వెళ్లి, అక్కడ ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. తన కుటుంబం బాగుండాలనే ఉద్దేశంతో గల్ఫ్ దేశాల్లో ఎంతో మంది ఎన్నో కష్టాలు భరిస్తున్నారు. కొందరైతే యజమానుల వేధింపులు తట్టుకోలేక సోషల్ మీడియాలో వీడియోలు పెడుతున్న ఘటనలు చూశాం. ఏజెంట్ల మోసాలకు బలై గల్ఫ్ దేశాల్లో చిక్కుకున్న వారూ లేకపోలేదు. ఉపాధి కోసం గల్ఫ్ దేశాలకు వెళ్లి ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలను ఆదుకునేందుకు తెలంగాణ సర్కార్ ముందుకొచ్చింది. తెలంగాణ నుంచి చాలా మంది గల్ఫ్ దేశాలకు జీవనోపాధి కోసం వెళ్తుంటారు. అక్కడ ప్రమాదాల్లో కొందరు ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ నేపథ్యంలో గల్ఫ్ మృతుల కుటుంబాలను ఆదుకుంటామని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. బాధిత కుటుంబాలకు భారీ మొత్తంలో ఆర్థిక సాయం చేయనున్నట్లు ప్రకటించింది. గల్ఫ్ దేశాల్లో మృతి చెందిన కార్మికులకు భారీ ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది.
ఈ నిర్ణయం సీఎస్ శాంతి కుమారి తాజాగా మార్గదర్శకాలను విడుదల చేశారు. గల్ఫ్ మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల ఆర్థిక సాయం చేయనున్నట్లు తెలిపారు. కువైట్, బహ్రెయిన్, ఇరాక్, ఒమన్, ఖతర్, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ దేశాల్లో 2023 డిసెంబరు 7 తర్వాత మరణించిన కార్మికులకు పరిహారం అందిస్తామని ప్రభుత్వం మార్గదర్శకాల్లో పేర్కొంది. అర్హులను సంబంధించిన విధివిధానాలను ప్రభుత్వం ప్రకటించింది. గల్ఫ్ లో కార్మికులు మృతి చెందిన ఆరు నెలల్లోగా బాధితుడి భార్య, పిల్లలు లేదా తల్లిదండ్రులు ఆయా జిల్లా కలెక్టర్లకు దరఖాస్తు చేసుకోవాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. డెత్ సర్టిఫికెట్, పాస్‌పోర్టు, బ్యాంకు ఖాతా వివరాలు అందించాలని తెలిపారు. ఇలా అన్ని అర్హతలు ఉన్నవారికి ప్రభుత్వం రూ. 5 లక్షల ఆర్థిక సాయం నేరుగా మృతుల కుటుంబసభ్యుల బ్యాంకు ఖాతాలో జమ చేయనున్నట్లు సీఎస్ శాంతి కుమారి వెల్లడించారు.

# ఎస్సీ వర్గీకరణపై ఏకసభ్య కమిషన్..



**తరువాయిభాగం**
2011 జనాభా లెక్కల ప్రాతిపదికన ఉపకులాల వర్గీకరణ ఉంటుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమావేశం అనంతరం వెల్లడించారు. అందుకు సంబంధించి విద్య, ఉద్యోగాల గణాంకాల సమాచారాన్ని నివేదిక రూపంలో అందించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఎస్సీ వర్గీకరణపై ప్రజాభిప్రాయ సేకరణకు గాను మంత్రివర్గ ఉపసంఘం త్వరలోనే జిల్లాల వారీగా పర్యటించనున్నట్లు మంత్రి తెలిపారు. ఎస్సీ వర్గీకరణ అధ్యయనాన్ని నిర్దిష్టమైన టైంబౌండ్ పెట్టుకుని పూర్తి చేయాలని ఆయన సూచించారు.

**కాంగ్రెస్ మాదిగల గొంతు కోస్తోంది: మందకృష్ణ**
ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ చేయకుండానే తెలంగాణ సర్కారు ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ చేయటాన్ని నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ నాయకత్వంలో నేడు (బుధవారం) రాష్ట్ర వ్యాప్తంగా నిరసన ప్రదర్శనలు చేయాలని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వర్గీకరణ లేకుండానే నేడు 11వేల ప్రభుత్వ టీచర్లకు నియామక పత్రాలు అందించటం దుర్మార్గమని మండిపడ్డారు. సీఎం తీరును నిరసిస్తూ నేడు హైదరాబాద్‌లో ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం నుంచి బషీర్ బాగ్ వరకు ర్యాలీ నిర్వహిస్తామని, అన్ని జిల్లా కేంద్రాల్లో అంబేద్కర్ విగ్రహాల నుంచి కలెక్టర్ కార్యాలయాల వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా చేయాలని.. కలెక్టర్లకు వినతి పత్రాలు ఇవ్వాలని నేతలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాలలకు కొమ్ము కాస్తూ మాదిగల గొంతు కోస్తోందని, తక్షణం ఎస్సీ వర్గీకరణ జరిపి, ఆ తర్వాతే ప్రభుత్వ ఉద్యోగాలు, ఎస్సీల సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# గీతాభూమిలో అభివృద్ధిదే విజయం



**తరువాయిభాగం**
నేపథ్యంలో దిల్లీలోని బీజేపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విజయోత్సవ సభలో పాల్గొన్నారు ప్రధాని మోదీ. ఆ సమయంలో కాంగ్రెస్ దాని మిత్రపక్షాలపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.
"గీతాభూమి (హరియాణా)లో సత్యం, అభివృద్ధి, సుపరిపాలన విజయం సాధించాయి. హరియాణా రైతులు కాంగ్రెస్‌కు గట్టి సమాధానం ఇచ్చారు. తాము దేశంతో, బీజేపీతో ఉన్నామని నిరూపించారు. రాష్ట్రంలో వరుసగా మూడోసారి బీజేపీకి అధికారాన్ని కట్టబెట్టి ప్రజలు సరికొత్త చరిత్రను లిఖించారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడం చాలా అరుదు. అస్సాంలో అధికారంలోకి వచ్చి 13ఏళ్లు అయ్యింది. కొన్ని రాష్ట్రాల్లో 60ఏళ్ల నుంచి అధికారంలోకి రాలేదు. ఒక్కసారి కాంగ్రెస్‌ను ఓడిస్తే మళ్లీ అధికారంలోకి రానివ్వరు. నో ఎంట్రీ బోర్డు పెట్టేస్తారు" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. భారత సమాజం, ఆర్థిక వ్యవస్థ, ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసేందుకు ప్రపంచవ్యాప్తంగా కుట్రలు జరుగుతున్నాయన్న ఆయన కాంగ్రెస్, దాని పక్షాలు ఇందులో భాగమేనని ఆరోపించారు. జమ్ముకశ్మీర్‌లో జరిగిన ఎన్నికలు భారత రాజ్యాంగం, ప్రజాస్వామ్య విలువల విజయమని మోదీ పేర్కొన్నారు. ఓట్ల విషయంలో జమ్మూకశ్మీర్‌లో బీజేపీ అతిపెద్ద పార్టీగా అవతరించిందన్నారు. దిల్లీలోని బీజేపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన విజయోత్సవ సభలో ప్రధాని నరేంద్ర మోదీ, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర మంత్రులు అమిత్‌షా, రాజ్‌నాథ్ సింగ్ తదితరులు హాజరయ్యారు.



# అత్తమామపై కోడలు చేతబడి ప్లాన్..

- **రివర్స్ ప్లాన్ వేసిన బాబా..**
- **పోలీసుల ఎంట్రీతో మారిన సీన్**
- **దొంగ బాబా బండారం బట్టబయలు**
- **పాతబస్తీ బండ్లగూడలో ఘటన**

**వారధి న్యూస్, హైదరాబాద్:**
తన కుటుంబ సభ్యులనే ఎవరికీ అనుమానం రాకుండా.. చేతబడి సాయంతో హతం చేయాలని భావించింది ఈ మహిళ. మూఢ నమ్మకాలపై ఎక్కువగా నమ్మకం గల ఈ మహిళ, అనుకున్నదే తడవు ఓ బాబాను కలిసింది. ఇంకేముంది పని అయిపోయింది.. ఇక ఖేల్ ఖతం అనుకొని ఆనందించే లోగా.. కుటుంబీకులు అలాగే ఆరోగ్యంగా ఉన్నారు. అరెరె.. నేను ఒకటి అనుకుంటే ఇంకొకటి జరిగిందంటూ ఆ మహిళ.. చివరికి బురిడీ బాబాను పోలీసులకు పట్టించింది. ఈ ఘటన హైదరాబాద్ లోని పాతబస్తీ బండ్లగూడలో జరిగింది.
స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. పాతబస్తీలోని బండ్లగూడకు చెందిన ఓ మహిళ.. తన అత్త మామల అడ్డు తొలగించుకోవాలని నిర్ణయానికి వచ్చింది. తాను చంపితే.. జైలుకు వెళ్లాల్సి వస్తుంది. అలాగే కుటుంబ పరువు పోతుంది. అందుకని ఆమె తన చేతికి మట్టి అంటకుండా.. హతమార్చాలని భావించింది. ఇలా ఆలోచలో ఉన్న ఆమెకు ఒక రోజు సూపర్ ఐడియా తట్టింది.. అదే చేతబడి. అత్తమామను పై లోకానికి పంపేందుకు చేతబడికి మించిన ఆయుధం లేదనుకుంది. ఇక రోజూ చేతబడి చేయగల సామర్థ్యం గల బాబా ఎవరున్నారు అంటూ ఆమె వాకబు చేసింది. చివరకు బాబా మహ్మద్ ఖలీంను ఆశ్రయించింది. అసలు విషయం చెప్పింది. ఈ బాబా కూడా మాయమాటలు చెప్పి ఎలాగైనా మహిళ వద్ద డబ్బు కాజేయాలని అనుకున్నాడు. నేనుండగా.. నీకెందుకు బెంగ అంటూ.. ఆమెకు హామీ ఇచ్చాడు. అందుకు కొంత నగదు ఖర్చవుతుందని తెలుపగా.. ఆమె ఆ డబ్బు తెచ్చి అతని చేతిలో పెట్టింది. ఇక నీ పని అయిపోయినట్లే అంటూ బాబా హామీ ఇచ్చేశాడు. తాను అనుకున్న పని తన చేతికి మట్టి అంటకుండా అయిపోతుందని సదరు మహిళ సంబర పడింది. రోజులు గడుస్తున్నాయి కానీ.. అత్తమామ ఆరోగ్యంగా ఉన్నారు. చేతబడి సక్రమంగా పని చేయట్లేదా.. లేక బాబా మంత్రాలకు అంత పవర్ లేదా అనుకుంటూ బాబాను ఆమె అడిగేది. చివరికి తన డబ్బులు తనకు ఇవ్వాలని ఆమె బాబాను అడుగుతూ ఉండేది. ఇక బాబా డబ్బులు ఇవ్వకపోవడంతో.. చివరికి మోసపోయానంటూ గ్రహించి పోలీసులను ఆమె ఆశ్రయించింది. పోలీసులు కేసు నమోదు చేసి, ఆ బాబాను అరెస్ట్ చేశారు. అయితే అసలు అత్తమామను ప్లాన్ చేసి చంపాలని అనుకున్న సదరు మహిళ మీద ఏదైనా చర్య తీసుకున్నారా లేదా అన్నది తెలియాల్సి ఉంది.



# ఎంపీలు ఈటల, అర్వింద్ కు కేంద్రంలో కీలక పదవులు

**వారధి, స్టేట్ బ్యూరో:**
బీజేపీ ఎంపీలు ఈటల రాజేందర్, ధర్మపురి అర్వింద్ కు కేంద్రంలో కీలక పదవులు దక్కాయి. పార్లమెంట్ కు చెందిన ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్ జాయింట్ కమిటీలో మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ కు కీలక స్థానం దక్కింది. ఈ కమిటీ చైర్మన్ గా ఈటల నియమితులయ్యారు. ఈ మేరకు స్పీకర్ ఆమోదంతో లోక్ సభ సచివాలయం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. మొత్తం 15 మందితో ఈ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో లోక్ సభ, రాజ్యసభ సభ్యులు మెంబర్లుగా ఉన్నారు. తెలుగు ఎంపీల్లో నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ కు సభ్యుడిగా ఛాన్స్ దక్కింది.

3
బుధవారం,
09.10.2024
విశ్వ వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com





## వర్షాలతో దెబ్బతిన్న రహదారుల మరమ్మతులు తొందరగా పూర్తి చేయాలి

- **అమ్మ ఆదర్శ పాఠశాలలో పూర్తయిన పనులకు బిల్లులు చెల్లించాలి**
- **ఉపాధి హామీ పథకంలోని గ్రామ పంచాయతీ భవనాలను త్వరగా పూర్తి చేయాలి**
- **పంచాయతీ రాజ్ శాఖ అధికారుల సమీక్షలో జిల్లా కలెక్టర్**

**వారధి న్యూస్, వనపర్తి టౌన్:** ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా జిల్లాలో దెబ్బ తిన్న రహదారులకు మరమ్మతులను వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ తో కలిసి పంచాయతీ రాజ్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఇటీవల సంభవించిన వరదల కారణంగా దెబ్బ తిన్న రహదారులకు వేగంగా మరమ్మతులు పూర్తి చేయాలని సూచించారు. నేషనల్ హెల్త్ మిషన్, 15వ ఆర్థిక సంఘం కింద మంజూరు అయిన సబ్ సెంటర్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం లో భాగంగా పూర్తి అయిన పనులకు బిల్లులు చెల్లించాలని సూచించారు. ఉపాధి హామీ పథకం కింద మంజూరు అయిన గ్రామ పంచాయతీ భవనాలను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో జడ్పీ సీఈఓ యాదయ్య, పంచాయతీ రాజ్ కార్యనిర్వాహక ఇంజనీర్ మల్లయ్య, ప్రణాళికా అధికారి, డి ఈలు, ఏఈలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తి చేయాలి

- **జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**



**వారధి న్యూస్, నాగర్ కర్నూల్ బ్యూరో:** నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం వంగూరు మండలంలోని కొండారెడ్డిపల్లె గ్రామంలో వివిధ శాఖల వారీగా జరుగుతున్న అభివృద్ధి పనులు ,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన తదితర అంశాలపై సోమవారం అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీ కృష్ణ, కొండారెడ్డిపల్లి గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ ముఖ్యమంత్రి సోదరుడు కృష్ణారెడ్డి, జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ లతో కలిసి పరిశీలించిన నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్కొండారెడ్డిపల్లి గ్రామంలో ముఖ్యమంత్రి రాక సందర్భంగా హెలిపాడ్ ఏర్పాట్లను పరిశీలించి గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనుల పై ఇంజనీరింగ్ ,ఇరిగేషన్, రెవెన్యూ , ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ శాఖ, మిషన్ భగీరథ,పోలీస్ శాఖ తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి, ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈనెల 12వ తేదీన గ్రామంలో జరిగే దసరా ఉత్సవాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కొండారెడ్డిపల్లి గ్రామానికి వస్తారని అందుకు సంబంధించి ఏర్పాట్లు శాఖాధికారులు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. గ్రామంలో గత కొన్ని రోజుల నుంచి జరుగుతున్న అభివృద్ధి పనులకు పురోగతిపై కలెక్టర్ అధికారులతో చర్చించారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీ కృష్ణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి అయిన తర్వాత మొట్టమొదటిసారిగా ముఖ్యమంత్రి హోదాలో గ్రామానికి వస్తున్న నల్లమల ముద్దు బిడ్డ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అత్యంత ఘనంగా స్వాగత ఏర్పాట్లు చేయాలని , సంబంధిత శాఖ అధికారులందరూ సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులకు సూచించారు.గ్రామంలో అత్యంత వైభవంగా ఏర్పాట్లు జరిపేయాలని, ముఖ్యమంత్రి ఊరేగింపు తదితర అంశాలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు.జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రాక సందర్భంగా ట్రాఫిక్ ,పార్కింగ్ ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించేందుకు జిల్లా పోలీసు అధికారులకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు.అదేవిధంగా భద్రతాపరమైన అంశాల పట్ల పలు సూచనలు చేశారు. సంబంధిత శాఖ అధికారులు పోలీసు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎస్పీ అధికారులకు సూచించారు. గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ ముఖ్యమంత్రి సోదరుడు కృష్ణారెడ్డి మాట్లాడుతూదసరా పండుగ రోజున ముఖ్యమంత్రి కార్యక్రమానికి అధికారులంతా సమన్వయంతో పనిచేసి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్నందుకు ప్రతి ఒక్కరికి ఆయన అభినందనలు తెలిపారు.గ్రామ అభివృద్ధికి అధికారులతో పాటు మేమంతా సమన్వయంతో పని చేస్తామని ఏ అవసరం వచ్చిన తాము ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని కృష్ణారెడ్డి అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, గ్రామస్తులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




## యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ లో వైభవంగా బతుకమ్మ సంబరాలు..

**వారధి న్యూస్ , జగిత్యాల ప్రతినిధి :**ఇండియన్ పీపుల్స్ ఫోరం తెలంగాణ కౌన్సిల్ దుబాయ్ ఆధ్వర్యం లో మూడవసారి బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ లో జరుపుకున్నారు.ఇందులోభాగంగా దుబాయ్ లో ఉన్నటువంటి ఉభయ రాష్ట్రాలకు చెందిన తెలుగు ప్రజలు వారి కుటుంబ సభ్యులతో పాల్గొని విజయవంతం గా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు.ఇట్టి కార్యక్రమానికి నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్,ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ లుముఖ్య అతిథులుగా హాజరు కావడం జరిగింది.ఈ సందర్భంగా ధర్మపురి అరవింద్ గారు మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని చూస్తుంటే నాకు తెలుగు రాష్ట్రంలో బతుకమ్మ వేడుక చేసుకున్నట్లు ఉందని తెలియజేయడం జరిగింది. అదేవిధంగా ఇక్కడ సంస్కృతిని ఈ రకంగా ప్రోత్సహిస్తున్నటువంటి యూఏఈ అధ్యక్షునికి ధన్యవాదములు తెలిపారు. అదేవిధంగా ఎమ్మెల్యే పైడి రాకేష్ మాట్లాడుతూ ఈ వేడుకలు ఇంతమంది జన సందోహంలో గల్ఫ్ లో జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు.కార్యక్రమంలో సుమారు 1500 మంది ప్రజలు పాల్గొనడం జరిగింది. ఇండియన్ పీపుల్స్ ఫోరం చెందినటువంటి జాతీయ అధ్యక్షులు జితేంద్ర వైద్య, తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ కుంబాల మహేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు శరత్ గౌడ్, రమేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి దీపిక, కోర్ కమిటీ సభ్యులు నవనీత్ గాజా,అపర్ణ, అజయ్, జగదీష్, గోవర్ధన్ , డా.సౌజన్య, మదన్,వంశీ గౌడ్,కృష్ణమేగి ,రాజు అడ్లగట్ట ,కృష్ణ నిమ్మల, వేణుగోపాల్ రెడ్డి ,రేండ్ల శ్రీనివాస్ డొక్కా శ్రీనివాస్,యోగేష్,అశోక్ పెనుకుల తదితరులు బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు.



## శ్రీ లక్ష్మీదేవి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనం

**వారధి న్యూస్, నాగర్ కర్నూల్ బ్యూరో:**జిల్లాలోని అమ్రాబాద్ మండల కేంద్రంలోనిశ్రీశ్రీశ్రీ అమరేశ్వర స్వామి దేవాలయంలో 6 వ రోజు అమ్మవారి అలంకరణ శ్రీ లక్ష్మి దేవి అలంకరణలో పూజలు అందుకున్నారు. పూజలు చేసిన భక్తులు మాల శంకరయ్య, మిర్యాల కృష్ణయ్య, పసుల భాస్కర్, మిరియాల శివకుమార్, మిర్యాల శ్యామ్, మిర్యాల నరసింహ, వారి కుటుంబ సతి సమేతంగా పూజా కార్యక్రమంలో పాల్గొని అన్నదాన కార్యక్రమం చేశారు. భక్తులు పూజ కార్యక్రమంలో అన్నదాన కార్యక్రమంలో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మి దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచిన అమ్మవారు



**వారధి న్యూస్,పెబ్బేరు:** దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పెబ్బేరు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పట్లోటణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో అమ్మవారు సోమవారం 6వ రోజు శ్రీ లక్ష్మీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. చౌడేశ్వరి ఆలయంలో శ్రీ భవానీ సేన యూత్ ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మి దేవి అలంకరణ భక్తులకు దర్శనమిచ్చారు.వాసవి ఆలయంలో 1,11,11,111 ఒక కోటి పదకొండు లక్షల నూట పదకొండు రూపాయలతో అమ్మవారికి అలంకరణ చేశారు. సందర్భంగా ఆలయ పూజారి అమ్మవారికి అభిషేకాలు,ప్రత్యేక పూజలు చేసి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు, శ్రీ భవానీ సేన యూత్ సభ్యులు పాల్గొన్నారు

## కాత్యాయని దేవి రూపంలో వాసవి మాత భక్తులకు దర్శనం



**వారధి న్యూస్, నాగర్ కర్నూల్:** జిల్లా కేంద్రంలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో నిర్వహిస్తున్న దసరా ఉత్సవాలలో భాగంగా మంగళవారం వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ధనలక్ష్మి కాత్యాయని రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. విశేష పూజా కార్యక్రమాలు సామూహిక పూజా కార్యక్రమాలకు ఎక్సైజ్ శాఖ సూపరింటెంట్ గాయత్రి,ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో నిత్య హోమం మహా నీరాజనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల సుఖ సంతోషాలతో దీవించేలా అమ్మవారి కరుణాకటాక్షాలు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో దసరా ఉత్సవ కమిటీ అధ్యక్షుడు హరిబాబు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## జూనియర్ సివిల్ కోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గా గోనె రాజేష్ ఖన్నా



**వారధి న్యూస్ , జగిత్యాల ప్రతినిధి :** జగిత్యాల జిల్లా కోరుట్ల బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాది గోనె రాజేష్ ఖన్నాను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జూనియర్ సివిల్ జడ్జి కోర్టుకు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణానికి చెందిన రాజేష్ కన్నా 2008 లో న్యాయవాది వృత్తిలో ప్రవేశించి, పలు సివిల్ క్రిమినల్ కేసులు వాదించారు.మూడు సంవత్సరాలు గవర్నమెంట్ తరపున పలు సివిల్ కేసులు వాదించారు. తన నియమాకానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగ రావు, ధర్మపురి దేవస్థాన మాజీ చైర్మన్ కృష్ణారావు, పట్టణ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, లీగల్ ఇంచార్జ్ కస్తూరి రమేష్, మండల అధ్యక్షులు కటకం రాజం, కాంగ్రెస్ పార్టీ నాయకులకు,న్యాయవాద మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.



## గల్ఫ్ మృతుల వారసులకు ఎక్స్ గ్రేషియా చెల్లింపుకు రూ.10 కోట్ల 60 లక్షలు కేటాయింపు

- **రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా దేశ చరిత్రలోనే ప్రథమం...**
- **టీపీసీసీ ఎన్నారై సెల్ చైర్మన్ అంబాసిడర్ డా. బి.ఎం వినోద్ కుమార్...**
- **గల్ఫ్ జీవో ప్రతులను విడుదల చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్..**

**వారధి న్యూస్, జగిత్యాల ప్రతినిధి** గల్ఫ్ మృతుల వారసులకు ఎక్స్ గ్రేషియా చెల్లింపుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ.10 కోట్ల 60 లక్షలు కేటాయించిందనిటీపీసీసీ ఎన్నారై సెల్ చైర్మన్ అంబాసిడర్ డా. బిఎం వినోద్ కుమార్ తెలిపారు.గల్ఫ్ మృతులకు రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లింపు మార్గదర్శకాల జీవో ప్రతులను బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మంగళవారం సచివాలయంలో టీపీసీసీ ఎన్నారై సెల్ నేతలు డా. బిఎం వినోద్ కుమార్, మంద భీంరెడ్డి,చెన్నమనేని శ్రీనివాస్ రావు లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నారై అధికారి ఇ. చిట్టిబాబు ఉన్నారు. గల్ఫ్ మృతు ల వారసులకు ఎక్స్ గ్రేషియా (మృతధన సహాయం) చెల్లింపుకు ప్రభుత్వం రూ.10 కోట్ల 60 లక్షలు కేటాయించిందని, జిల్లా కలెక్టర్ల ద్వారా చెల్లింపులు చేస్తామని మంత్రి తెలిపారు.ఈ సందర్భంగాటీపీసీసీ ఎన్నారై సెల్ చైర్మన్ అంబాసిడర్ డా. బిఎం వినోద్ కుమార్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా నిర్లక్ష్యానికి గురైన గల్ఫ్ కార్మికులకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేసిందని అన్నారు. మంత్రి పొన్నం చొరవ తీసుకొని గల్ఫ్ సంక్షేమ జీవోల విడుదలకు కృషి చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. గల్ఫ్ మృతులకు రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లింపు ఏ రాష్ట్రంలో లేదని, ఇది దేశ చరిత్రలోనే ప్రథమం అని డా. వినోద్ అన్నారు.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 2023 డిసెంబర్ 7 తర్వాత మృతి చెందిన గల్ఫ్ కార్మికుల వారసులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రూ.5 లక్షల మృతధన సహాయం కోసం దరఖాస్తు చేరుకోవాలని టీపీసీసీ ఎన్నారై సెల్ కన్వీనర్ మంద భీంరెడ్డి కోరారు గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి తగిన చర్యలు తీసుకోవడానికి కృషి చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులకు, సహకరించిన ప్రతి ఒక్కరికి గల్ఫ్ సంఘాలు, గల్ఫ్ కార్మికులు, గల్ఫ్ జెఏసి పక్షాన భీంరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.టీపీసీసీ ఎన్నారై సెల్ బృందం సాధారణ పరిపాలన శాఖ (జిఏడి ఎన్నారై) ప్రభుత్వ కార్యదర్శి యం.రఘునందన్ రావు, జిఏడి ఎన్నారై ప్రోటోకాల్ విభాగం జాయింట్ సెక్రెటరీ డా.ఎస్.హరీష్,ఎన్నారై అధికారులు బిబిఆర్ కార్తీక్, ఇ.చిట్టిబాబు,రూప లను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.అంతకు ముందు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ను కలిసి అభినందనలు తెలిపారు.



## జిల్లా గణాంక దర్శన పుస్తకం ఆవిష్కరణ

- **జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

**వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో:** నాగర్ కర్నూలు జిల్లా ముఖ్య ప్రణాళిక శాఖ తయారు చేసిన జిల్లా గణాంక దర్శని జిల్లా హ్యాండ్ బుక్ అఫ్ స్టాటిస్టిక్స్ 202223☐ ను నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ విడుదల చేశారు. మంగళవారం ఐ.డి.ఓ.సి కార్యాలయంలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రమును ప్రగతి ప్రథములో నడిపించుటకు గణాంకాలు అయువు పట్టు అని, ఈ సమాచారం అందరికి ఉపయుక్తముగా ఉంటుందని తెలుపుతూ గణాంక శాఖ జి.ఎస్.డి.పి, తలసరి ఆదాయము లెక్కింపు చేసి రాష్ట్ర ఆర్థిక స్థితి గతులను ప్రపంచానికి తెలుపుటలో తోడ్పడుతుందని తెలిపారు. ఈ గణాంక దర్శిని పుస్తకం ద్వారా గణాంకలు రూప కల్పన మరియు సమాచారం ఆధారంగా పలు నిర్ణయాలు తీసుకోవటం లో చాలా ఉపయోగకరంగా ఉంటుందని పలు అంశం పై సమాచారం సేకరణ మరియు విశ్లేషణ వలన జిల్లా అభివృద్ధి కి తోడ్పడుతున్నదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి భూపాల్ రెడ్డి, ఉప గణాంక అధికారులు, సీనియర్ సహాయకులు మరియు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## జన ఆరోగ్య సమితి పై శిక్షణ

**వారధి న్యూస్ , జగిత్యాల ప్రతినిధి :** జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి అధ్యక్షతన జన ఆరోగ్య సమితి పై మంగళవారం జిల్లాలోని ఐ. డి.ఓ.సి లో శిక్షణ కార్యక్రమం జరిందిం.జన ఆరోగ్య సమితి ద్వారా ఉన్నత శ్రేణి ఆరోగ్య కేంద్రాలు,ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు,పట్టణ ఆరోగ్య కేంద్రాలకు వార్షికంగా నిధుల కేటాయింపు జరిగింది. వీటి వినియోగానికి అనుసరించాల్సిన విది విధానాల గూర్చి వైద్యాధికారులు,సీనియర్ సహాయకులకు, ఎం.ఎల్.హెచ్. పి, లకు శిక్షణ ఇవ్వడం జరిగింది.సీజనల్ వ్యాధులను అరికట్టడంలో అనుసరించిన విదానాలు,అనుబంధ శాఖల సహకారం,జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ వల్ల సీజనల్ వ్యాధులను సమర్థవంతంగా నియంత్రించామని జగిత్యాల డిప్యూటీ డి.యం.హెచ్. ఓ. డా .శ్రీనివాస్ తెలిపారు. డెంగ్యూ నిర్ధారణ పరీక్షలు చేయడం లో మన జిల్లా రాష్ట్రంలో అత్యధికంగా చేసి ప్రథమ స్థానంలో ఉన్నామని తెలిపారు



## భారాస యువనాయకుడి తల్లితండ్రులకు పరామర్శ

**వారధి న్యూస్, జనగామ :** దేవర్పుల మండలంలోని కోలుకొండ గ్రామంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావ్ పర్యటన. బిఆరెస్ యువ నాయకులు కోతి ప్రవీణ్ తండ్రి కోతి సోమల్లయ్య ఇటీవల ప్రమాదానికి గురై తొంటికి శస్త్ర చికిత్స జరిగి ఇంటి వద్ద విశ్రాంతి తీస్కుంటుండగ , అలాగే కోతి ప్రవీణ్ తల్లి పద్మ జ్వరంతో అనారోగ్యానికి గురి కాగా, వారిద్దరినీ పరామర్శించి అధైర్యా పడవద్దని ధైర్యానిచ్చిన పాలకుర్తి బిఆరెస్ నియోజకవర్గ ఇంచార్జ్ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావ్ . ఈ కార్యక్రమంలో వారి వెంట బిఆరెస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి మండల పార్టీ మాజీ అధ్యక్షులు బస్వ మల్లేశం ,మాజీ ఎంపీపీ కొల్లూరి సోమయ్య, మండల ప్రధాన కార్యదర్శి చింత రవి మండల ముఖ్య నాయకులు ఎలా సుందర్, కో అప్షన్ సభ్యులు ఎండీ మజార్ పాషా, జోగేశ్వర్ మాచర్ల బాబు, యకస్వామి, నవీన్ కుమార్ బిఆరెస్ కోలుకొండ గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## జగిత్యాలలో క్రీడాకారుల సి.ఎం కప్ 2024 టార్చ్ ర్యాలీ



**వారధి న్యూస్ , జగిత్యాల ప్రతినిధి :**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడా పోటీలను ప్రోత్సాహిందెందుకు గాను రాష్ట్ర స్థాయి క్రీడలు,క్రీడా కార్యకలాపాలను తెలంగాణ లో క్రింది స్థాయి నుండి తీసుకురావడానికి గ్రామ,మండల,జిల్లా స్థాయి నుండి వివిధ కేటగిరీలలో రాష్ట్ర వ్యాప్త సీ.ఎం కప్ 2024 పోటీలను వచ్చే నెల నవంబర్ లో నిర్వహించనుంది.ఇందులోభాగంగా స్పోర్ట్స్ అథారిటీ ఆదేశాలతో నిర్వహిస్తున్న 33 జిల్లాలను కలుపుతూ ఈ నెల 3 నుండి ఏర్పాటు చేసిన సి.ఎం కప్ 2024 టార్చ్ ర్యాలీ ని హైదరాబాద్ లో ప్రారంభించగా అట్టిక్రీడా ర్యాలీ మంగళవారం జగిత్యాల జిల్లా కేంద్రానికి చేరుకుంది.జిల్లా క్రీడల అధికారి డా.కోరుకంటి రవి కుమార్, మునిసిపల్ కమీషనర్ సమ్మయ్య లు ర్యాలీని పొలసలోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం దగ్గర ప్రారంభించారు.ఈ ర్యాలీ ఎస్.కే.ఎన్.ఆర్. ఆర్ట్స్ & పి.జి. కళాశాల మీదుగా పాత బస్టాండ్ నుండి స్వామి వివేకానంద మినీ స్టేడియం చేరుకుని ముగిసింది. ఈ నెల 17 వరకు రాష్ట్ర వ్యాప్తంగా ర్యాలీ కొనసాగుతుందని జిల్లా యువజన,క్రీడల శాఖ అధికారి డా.కోరుకంటి రవి కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు,క్రీడా సంఘాలు,క్రీడాకారులు,పి.డి.పి.ఇ.టి లు, విద్యార్థిని విద్యార్థులు, 250 మంది క్రీడాభిమానులు పాల్గొన్నారు.

విశ్వ వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com






## మహిళా శక్తి పేరుతో వడ్డీ లేని రుణాలు

**వారధి న్యూస్ మహబూబ్‌నగర్:** మండల కేంద్రంలో మహిళా సమాఖ్య కార్యాలయంలో నిర్వహించిన పెరటి కోళ్ల పెంపకం కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ నర్సిములు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాల సభ్యుల కోసం "మహిళా శక్తి" పేరుతో అనేక పథకాలు ప్రవేశపెట్టిందని తెలిపారు. అందులో భాగంగా మహిళల ద్వారా స్కూల్ యూనిఫార్మ్స్ కుట్టడం, స్త్రీనిధి ద్వారా పాడి పశువుల కొనుగోలు, పెరటి కోళ్ల పెంపకం, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ఏర్పాటు వంటి పథకాలు అమలు అవుతున్నాయి.తాజాగా కొత్త ప్రభుత్వ ఏర్పాటుతో వడ్డీ లేని రుణాలను మహిళా సంఘాలకు మంజూరు చేస్తూ, బ్యాంకు రుణాలను పొందిన సభ్యులకు లోన్ ఇన్సూరెన్స్ వర్తింప చేయడం జరిగింది. ఈరోజు జరిగిన కార్యక్రమంలో 155 మందికి 3,000 ఆరువారాల కోడి పిల్లలను పంపిణీ చేశారు. అదే విధంగా, మద్దూరు మండలానికి 60 పాడి పశువులను స్త్రీనిధి ద్వారా కొనుగోలు చేయాలని నిర్ణయించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ పి. నరసింహా రెడ్డి, ఎంపీ ఓ రామన్న, ఏపీఎం నారాయణ, సి సి లు, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అనిత, కార్యదర్శి సుగుణ, కోశాధికారి మమత తదితరులు పాల్గొన్నారు.



## సోలీపూర్ గ్రామం నుండి డంపింగ్ యార్డ్ ను తొలగించండి

- దుర్గంధంతో అనారోగ్యాల పాలవుతున్నామని ఆవేదన.
- మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేసిన సోలిపూర్ గ్రామస్తులు.

**వారధి న్యూస్, షాద్ నగర్:** సొలిపూర్ గ్రామానికి కుత వేటు దూరంలో ఉన్న డంపింగ్ యార్డ్ నుండి వెలువడే దుర్గంధంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, డంపింగ్ యార్డ్ సమస్యను శాశ్వతంగా తమ గ్రామం నుండి తొలగించాలని షాద్నగర్ మున్సిపల్ కమిషనర్ కు సోలిపూర్ గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ....షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 5 వ వార్డు సోలిపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డ్ నుండి గత కొన్ని సంవత్సరాల నుండి విపరీతమైన దుర్వాసనా వెలువడుతుండడంతో గ్రామంలో ఉన్న చిన్నపిల్లలు, వృద్ధులు ప్రజలు ఆరోగ్యరీత్యా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోయారు. ఈ డంపింగ్ యార్డు ద్వారా ఈగలు, దోమలు విపరీతంగా పెరిగి, పిల్లలు సీజనల్ వ్యాధులకు గురవుతున్నారు. అంతేకాక, వ్యర్థాల కారణంగా పాడిపశువులు మృతి చెందుతూ రైతులు నష్టాల పాలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు .ప్రస్తుతం, దసరా పండుగ సందర్భంగా ఆడ పడుచులు బంధువులు తమ గ్రామానికి రావాలంటే భయాందోళన పరిస్థితి ఏర్పడిందన్నారు. హాస్పిటల్స్ నుండి వచ్చే వ్యర్థాలు వర్షపు నీటితో కలసి భూగర్భ జలాలను కూడా కలుషితం చేస్తున్నాయి. బోర్ల ద్వారా వచ్చే నీటి నాణ్యత కూడా తీవ్రంగా దెబ్బతింటోంది. డంపింగ్ యార్డు నుండి వెలువడే దుర్వాసనను అరికట్టే తగు చర్యలు తీసుకోవాలి, సోలిపూర్ గ్రామం నుండి ఈ డంపింగ్ యార్డును పూర్తిగా తొలగించి శాశ్వత పరిష్కారం చూపించాలని, మా గ్రామ ప్రజలు ఆరోగ్యవంతంగా జీవించే వాతావరణం కల్పించగలరని షాద్ నగర్ మున్సిపాలిటీ అధికారులకు అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో సింగపాగ జంగయ్య , పులిమామిడి వెంకటేష్ గౌడ్, పుడూర్ ఆంజనేయులు, సింగపాగ. వెంకటేష్, ఏ.నర్సింహులు, సోమ్లా నాయక్, పోచమోని.ఆనంద్, చిపిరి.రమేష్,కుమార్,మోహన్, నాయక్,హరిష్,శ్రీహరి .శివ, రాము, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు

**వారధి న్యూస్, నాగర్ కర్నూల్ బ్యూరో:** నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట శ్రీ చక్ర సహిత శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం నందు దసరా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 8.వరోజు మంగళవారం అమ్మవారు లక్ష్మి వెంకటేశ్వర స్వామిఅలంకరణ అమ్మవారుగ దర్శనమిచ్చారు. దేవాలయంలో అమ్మవారికి కుంకుమార్చన అనంతరం హోమం నిర్వహించారు. ఉత్సవంలో భాగంగా 8.వ రోజు వెంకటేశ్వర స్వామి.కి చక్రస్నానం నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో పూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొరివి చంద్రశేఖర్ దంపతులు. పాపిశెట్టి బాలరాజు దంపతులు. కామిశెట్టిశ్రీనివాసులు దంపతులతో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. దసరా నవరాత్రుల ఉత్సవంలో భాగంగా శ్రీ చక్ర సహిత శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం నందు పూజా కార్యక్రమాలలో భక్తుల అధిక సంఖ్యలో పాల్గొని బట్టి శ్రద్ధలతో తిలకిస్తున్నారు.

## ఎంపికైన ఉపాధ్యాయులకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేత

- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్
- జిల్లా నుండి 210 మంది అభ్యర్థులకు నియామక పత్రాలు



**వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో:** ఉపాధ్యాయుల నియామక పత్రాలను బుధవారం హైదరాబాద్ ఎల్బి స్టేడియంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులమీదుగా ఇవ్వనున్నట్లు జిల్లా కలెక్టర్ బాదావత్ తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లాలో డీఎస్సీ 2024 నందు వివిధ కేటగిరిలయందు నోటిపై చేసిన 231 పోస్టులకు గాను 210 మంది అభ్యర్థులను ఫైనల్ సెలక్షన్ యందు ఎంపిక చేయడంజరిగిందని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ తెలిపారు.డీఎస్సీ ద్వారా ఎంపికైన అభ్యర్థుల వివరాలను డీఈఓ నాగర్ కర్నూల్ అధికారిక వెబ్సైట్లో ఉంచడం జరిగిందని తెలిపారు.వారందరూ బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేత ఉద్యోగ నియామక పత్రాలు అందుకోవడానికి లాల్ బహదూర్ స్టేడియం హైదరాబాద్ వెళ్లవలసి ఉంటుందని, కావున రేపు ఉదయము 7:00 గం.లకు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నాగర్ కర్నూల్ నందు సంబంధిత లైసెన్ ఆఫీసర్లకు మూడు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలతో విద్యాశాఖ అధికారులకు రిపోర్ట్ చేయాలని కలెక్టర్ కోరారు.ఉపాధ్యాయులను హైదరాబాద్ తీసుకు వెళ్లేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, రవాణా సదుపాయాలపై డిఇఓను కలెక్టర్ ఆదేశించారు.అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని డీఈఓను కలెక్టర్ ఆదేశించారు. సంబంధిత ఎంపికైన ఉపాధ్యాయులు సకాలంలో చేరుకోవాలని కలెక్టర్ తెలిపారు.



## గ్రంథాలయానికి వచ్చే పాఠకులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వారధి న్యూస్, వనపర్తి టౌన్:** గ్రంథాలయానికి చదువుకోవడానికి వచ్చే పాఠకులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని గ్రంథాలయాన్ని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తో కలిసి సందర్శించారు. ఇటీవల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా నియామకమైన గోవర్ధన్ సాగర్ కలెక్టర్ కు స్వాగతం పలకగా, కలెక్టర్ ఆయనకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ గ్రంథాలయంలో ఉన్న సదుపాయలపై సిబ్బందితో ఆరా తీశారు. గ్రంథాలయానికి చదువుకోవడానికి వచ్చిన విద్యార్థులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ఇంటర్నెట్ సౌకర్యం, దిన పత్రికల సౌలభ్యం ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అసౌకర్యం కల్గకుండా అన్ని రకాల మౌలిక సదుపాయాలు ఏర్పాట్లు చేయాలని సిబ్బందికి సూచించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవర్ధన్ సాగర్, కౌన్సిలర్లు, గ్రంథాలయం సిబ్బంది తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.



## బాల్య వివాహాలను ప్రోత్సహించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

- వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వారధి న్యూస్, వనపర్తి టౌన్:** బాల్య వివాహాలను ప్రోత్సహించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తో కలిసి జిల్లా కేంద్రంలోనీ స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సఖి కేంద్రాన్ని సందర్శించారు. సఖి కేంద్రంలో సౌకర్యాలు, సమస్యలపై నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. సఖి కేంద్రంలో నమోదైన కేసులకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ఇప్పటి వరకు సఖి కేంద్రంలో మొత్తం ఎన్ని కేసులు నమోదయ్యాయని కలెక్టర్ ప్రశ్నించగా, సిబ్బంది స్పందిస్తూ 1980 నమోదు కాగా, వాటిలో 1860 పరిష్కారం అయినట్లు తెలిపారు. 120 పురోగతిలో ఉన్నాయని తెలిపారు. ముగ్గురు ఆశ్రయం పొందుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. బాల్య వివాహాలను ప్రోత్సహించే వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బాల్య వివాహాలు అరికట్టేందుకు అన్ని మతాలకు సంబందించిన పెళ్లిళ్ల జరిపించే పెద్దలతో సమావేశం యేర్పాటు చేసి వారికి అవగాహన కల్పించాలన్నారు. బాల్య వివాహాలను జరిపించడం చట్టరీత్యా నేరమని వారికి తెలియజేయాలని సూచించారు. బాల్య వివాహాలు జరుగుతున్నాయనే సమాచారం ముందస్తుగా తెలుసుకొని, బాధితులను రక్షించి సఖి కేంద్రానికి తీసుకురావాలని సూచించారు. పెద్దలను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించాలని సూచించారు. వరకట్నం, గృహ హింస వేధింపుల గురించి వచ్చే ఫిర్యాదుల విషయంలో బాధ్యులకు కౌన్సిలింగ్ చేయాలని సమస్య పరిష్కారం కాని పక్షంలో పోలీసు స్టేషన్లో ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. పరిష్కారం కాని కేసుల్ని త్వరగా పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సంధర్బంగా కలెక్టర్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా పంపిణీ చేస్తున్న సైన్స్ కిట్లను తిలకించి వాటి సమాచారాన్ని తెలుసుకున్నారు.బాల్య వివాహాలపై ఫిర్యాదులకు 1098 టోల్ ఫ్రీని వినియోగించుకోవాలి.బాల్య వివాహాలు, లేదా బాలలకు సంబంధించిన ఇతర సమస్యలపై ఫిర్యాదులకు హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 1098 పై అందరూ అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ సూచించారు. ఏవైనా సమస్యలు దృష్టికి వచ్చిన పక్షంలో టోల్ ఫ్రీ నెంబర్ 1098 కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు. బాల కార్మిక వ్యవస్థను, బాల్య వివాహాలను అరికట్టేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని సూచించారు. మహిళలు గృహ హింసకు సంబంధించి 181 టోల్ ఫ్రీ నెంబర్ ను వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమాధికారి లక్ష్మమ్మ ఆర్.డి.ఎస్ అధ్యక్షురాలు చిన్నమ్మ థామస్, డిసిపీవో రాంబాబు, తహశీల్దార్ రమేష్ రెడ్డి, సీఏ కవిత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హత్యాయత్నం కేసులో నిందితునికి 2 సంవత్సరాల జైలు శిక్ష ,రూ.500 ల జరిమానా

**వారధి న్యూస్ , జగిత్యాల ప్రతినిధి** హత్యాయత్నానికి పాల్పడిన కేసులో నిందితునికి రెండు సంవత్సరాల జైలు శిక్ష తో పాటు రూ.500 ల జరిమానా విధిస్తూ
అసిస్టెంట్ సెషన్స్ జడ్జి కె.ప్రసాద్ తీర్పు వెల్లడించారు.కేసు కు సంబందించిన వివరాలు ఇలా ఉన్నాయి.

జగిత్యాల జిల్లా బుగ్గారం పోలీస్ స్టేషన్ పరిధిలోని గోపుల పూర్ కు చెందిన రవీందర్ అతని తమ్ముడైన మాణిక్యం పిల్లలు,భార్యకు ఆరోగ్యాలు బాగా ఉండకపోవడానికి కారణం రవీందర్ భార్య మంత్రాలు చేయడం వల్లనే అని నమ్మడంతో ఇద్దరి మధ్య తరుచూ గొడవలు జరుగుతూ ఉండేవి.ఈ క్రమంలో గొడవలను మనసులో పెట్టుకొన్న మాణిక్యం రవీందర్ భార్యపై కత్తితో దాడి చేయడం జరిగింది.సంఘటనపై రవీందర్ పోలీస్ లకు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగింది.కేసు విచారణలో భాగంగా మంగళవారం సాక్షులను విచారించిన అనంతరం నేరం రుజువు కావడంతో నిందితుడు రొండి మాణిక్యం కు జైలు శిక్ష, జరిమానా విధించడం జరిగింది. జరిమానా కట్టలేని పరిస్థితిలో మరో రెండు నెలల జైలు శిక్ష అనుభవించాలని న్యాయమూర్తి తీర్పు వెలువరించారు.ఈ కేస్ లో అడిషనల్ పి.పి గా సాయిళ్ళ మురళి,ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ ఎస్సైలు మధుకర్,రవీందర్,సి.ఎం.ఎస్ ఎస్.ఐ రాజు నాయక్, కోర్ట్ కానిస్టేబుల్ శ్రీధర్,సి.ఎం.ఎస్ కానిస్టేబుల్ లు శ్రీధర్,కిరణ్ లు నిందితుని కి శిక్ష పడడం లో కోర్టుకు సాక్షాధారాలు అందించడంలో ప్రముఖ పాత్ర వహించడం జరిగింది. పై కేస్ లో నిందితుడు కి జైలు శిక్ష పడటం లో కృషి చేసిన పోలీసు అధికారుల ను జిల్లా ఎస్.పి అశోక్ కుమార్ అభినందించారు.

## దేశం మొత్తం బిజేపి వైపు చూస్తుంది

- మోడీ తోనే దేశ అభివృద్ధి సాధ్యం.
- హర్యానా గెలుపుతో వెలి జర్లలో సంబురాలు.
- డబిజెపి ఫరూఖ్ నగర్ మండల అధ్యక్షులు దొడల వెంకటేష్ యాదవ్



**వారధి న్యూస్, షాద్ నగర్ :** హర్యానా ఎన్నికల ఫలితాలు ప్రీ పోల్స్, ఎగ్జిట్ పోల్స్, మరియు మేధావుల అంచనాలను తలకిందులు చేశాయి. ఈ విజయాన్ని భారతీయ జనతా పార్టీ (బిజెపి) ఫరూఖ్ నగర్ మండల అధ్యక్షుడు దొడల వెంకటేష్ యాదవ్, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పనితీరుకు నిదర్శనంగా పేర్కొన్నారు. హర్యానా గెలుపుతో, ఫరూఖ్ నగర్ మండలంలోని వెలిజర్ల గ్రామంలో విజయోత్సవాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ...లోక్సభ ఎన్నికల సమయంలో బిజెపికి పూర్తిస్థాయి మెజార్టీ రాలేదని విమర్శలు వచ్చిన సమయంలో, హర్యానా బిజెపి విజయం కాంగ్రెస్ పార్టీకి ప్రతికూల పరిణామంగా మారింది. హర్యానా రాష్ట్రంలో, కాంగ్రెసు పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందనే ఊహలు విఫలమయ్యాయి. న్యూస్ చానెల్స్ మరియు ఇతర మీడియా సంస్థలు కాంగ్రెసు విజయాన్ని అంచనా వేసినప్పటికీ, బిజెపి మరోసారి పూర్తి మెజార్టీతో హర్యానా రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేయబోతుంది.హర్యానా ప్రజల తీర్పు బిజెపికి సమర్ధనగా నిలబడిందని, వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.



## మాదకద్రవ్యాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దు

- ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుతుబ్

**వారధి న్యూస్, వనపర్తి టౌన్:** వనపర్తి జిల్లాలో మాదకద్రవ్యాల వినియోగంపై అధికారులు ఉక్కు పాదం మోపాలని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి కుతుబ్, అధ్యక్షులు ఎత్తం మహేష్ డిమాండ్ చేశారు. మంగళవారం వనపర్తి ఏఐవైఎఫ్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లడుతూ.. గంజాయి, కొకైన్, నల్ల మందు, ఫెరాయిన్ తదితర మాదక ద్రవ్యాలకు యువత, విద్యార్థులు బానిసలై జీవితాలను నాశనం చేసుకుంటున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు. వనపర్తి పట్టణంలో గతంలో గంజాయి పట్టుబడ్డ సందర్భాలు ఉన్నాయనీ, వీటివల్ల అనర్థాలను యువత,విద్యార్థుల్లో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. పేరెంట్స్, యువజన, విద్యార్థి సంఘాల ద్వారా యువతలో చైతన్యం కలిగించాలన్నారు. జిల్లా కేంద్రంలో కేజీ నుంచి పీజీ వరకు ఉన్నత విద్యాసంస్థలు ఉన్నాయని వాటిపై దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు అన్మగాళ్ల రమణ, విష్ణు, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.



## తెలంగాణ సంస్కృతికి చారిత్రక చిహ్నం బతకమ్మ

- పువ్వులను పూజించడం తెలంగాణ గొప్ప సంస్కృతి:
- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**వారధి న్యూస్ , జగిత్యాల ప్రతినిధి** తెలంగాణ సంస్కృతికి చారిత్రక చిహ్నం బతకమ్మని, తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టే బతుకమ్మ వేడుకలు ప్రపంచ వ్యాప్తంగా ప్రాచుర్యం పొందుతున్నాయని జిల్లా ఎస్.పి అశోక్ కుమార్ తెలిపారు.మంగళవారం తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు అద్దం పట్టే బతుకమ్మ వేడుకలు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఆడపడుచుల ఆట పాటలు, కోలాటాలతో సంబరాలు అంబరాన్నంటాయి. వేడుకల్లో జిల్లా ఎస్పీ కుటుంబ సమేతంగా హాజరై వేడుకలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కడైనా దేవుళ్లకు పూలు పెట్టి కొలుస్తామని, కానీ పువ్వులనే దేవతగా కొలిచే సాంప్రదాయం ఒక తెలంగాణ లో మాత్రమే ఉందన్నారు.పోలీసు వారి కుటుంబ సభ్యులతో బతుకమ్మ ఆడటం ఇంత మంది కుటుంబ సభ్యులను కలిసినందుకు వారితో బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నందుకు ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ భీమ్ రావు, డిఎస్పీలు రవీంద్ర కుమార్, రఘు చందర్,ఏ.ఓ శశి కళ, ఇన్స్పెక్టర్లు వేణు గోపాల్ , కృష్ణ రెడ్డి ,ఆర్.ఐ లు కిరణ్, రామకృష్ణ, వేణు, ఎస్.ఐ లు, మహిళాలు, సిబ్బంది పాల్గొన్నారు.






## సుందరీకరణ పేరుతో ప్రజలను బురిడి కొట్టిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- తెలంగాణ రాష్ట్ర సహకార యూనియన్ మాజీ చైర్మన్ రాజ వరప్రసాద్

**వారధి న్యూస్, షాద్ నగర్:** తెలంగాణ రాష్ట్ర సహకార యూనియన్ మాజీ చైర్మన్ రాజ వరప్రసాద్ బీఆర్ఎస్ పార్టీ తరపున తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం మీద గట్టిగా విమర్శలు చేసారు. ముఖ్యంగా పాలమూరు ప్రాంతానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన ద్రవ్య ప్రయోజనాలు, మూసి నది సుందరీకరణ వంటి అంశాలను ప్రస్తావించారు. రేవంత్ రెడ్డిని రియల్టర్ బ్రోకర్ గా వ్యవహరిస్తున్నారని, అతని పాలనలో అభివృద్ధి కంటే రాజకీయ విమర్శలు ఎక్కువగా జరుగుతున్నాయని ఆరోపించారు.కమ్యూనిస్టులు మరియు ప్రజా సంఘాలు నిశ్శబ్దంగా ఉండటం, రాష్ట్రంలో జరిగిన అన్యాయాలపై ప్రశ్నించడం లేదని కామెంట్ చేశారు. పైగా, రేవంత్ రెడ్డి సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలపై ప్రభావం చూపుతూ విమర్శలు అణగదొంగలుగా చేస్తున్నారు అని కూడా అన్నారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నేతలు గుండు అశోక్, రాజశేఖర్ ,సాయి తదితరులు పాల్గొన్నారు.

విశ్వ వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com





# ఎల్బీనగర్‌లో అమ్మవార్ల దర్శనం

**వారధి న్యూస్, ఎల్బీనగర్:**శ్రీదేవీ శరన్నవరాత్రుల సందర్భంగా, ఎల్బీనగర్ నియోజకవర్గం బి.ఎన్. రెడ్డి నగర్ మరియు చంపాపేట్ డివిజన్ల పరిధిలోని పలు కాలనీలలో నెలకొల్పిన అమ్మవార్లను మంగళవారం ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి దర్శించారు.ఈ సందర్భంగా, ఎమ్మెల్యే ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి, ముద్దగౌని సతీష్ గౌడ్, రాజిరెడ్డి, సుమన్ గౌడ్, రవి ముదిరాజ్, సదానంద రెడ్డి, రాఘవేంద్ర రావు, సతీష్, చరణ్, ఉమామహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



# మీన జీవనాభివృద్ధి పథంలో ఐసిఐసిఐ ఫౌండేషన్

**వారధి న్యూస్, మహబూబ్ నగర్:**మహబూబ్ నగర్ జిల్లాలోని హన్వాడ మండలంలోని 18 గ్రామాలకు ఐసిఐసిఐ ఫౌండేషన్ ప్రతినిధి జుట్ల రవికుమార్ గ్రామీణ జీవనాభివృద్ధి పథంలో బాసటగా నిలుస్తున్నారు. గత 3 సంవత్సరాలుగా రైతులకు చేదోడువాదోడుగా ప్రోత్సహిస్తూ, వివిధ పంటలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

**సేంద్రీయ ఎరువులపై అవగాహన:**
రైతులకు ఉచితంగా సేంద్రియ ఎరువులు పంపిణీ చేయడంతో పాటు, చిరుధాన్యాల పంటలపై పెట్టుబడులను తగ్గిస్తూ రాబడిని పెంచే విధంగా అవగాహన కల్పిస్తున్నారు. రైతులు సేంద్రియ ఎరువులను ఉపయోగించటం వల్ల ఖర్చులు తక్కువగా, దిగుబడి ఎక్కువగా ఉంటుందని వివరిస్తున్నారు.

**ఇతర సేవలు:**
ప్రభుత్వ పాఠశాలలకు వాటర్ ప్లాంట్లు పంపిణీ, మహిళా సంఘాలకు వ్యవసాయ పనిముట్లు 60% సబ్సిడీతో అందించడం, 8 రకాల హార్టీకల్చర్ మొక్కలు పంపిణీ జరిగింది.

**రైతులకు ఆర్థిక సహాయం:**
రైతులకు ఆర్థికంగా ఎదగటానికి అవసరమైన పంటల ఉత్పత్తికి అవసరమైన పరికరాలు, విత్తనాలు, మరియు పాడి ఉత్పత్తులకు సంబంధించి ఉచిత సహాయాన్ని అందిస్తున్నారు.

**ఇరిగేషన్ శాఖతో కలిసి అభివృద్ధి:**
వాగులు, చెరువుల మరమ్మత్తులకు ఇరిగేషన్ శాఖ అధికారులు రైతుల సూచనలతో పని చేస్తున్నారు.రాష్ట్ర ప్రభుత్వం రైతులకు కల్పించే సంక్షేమాలపై అవగాహన కల్పిస్తూ, సైబర్ నేరాలపై తగిన అవగాహన ఇవ్వడంలో కూడా కృషి చేస్తున్నారు.ఈ విధంగా ఐసిఐసిఐ ఫౌండేషన్ గ్రామీణ అభివృద్ధికి తోడ్పడేందుకు నిరంతరం కృషి చేస్తుంది.



## కొత్త నైపుణ్యాలకు దిశగా

# విద్యార్థులకు సూచనలు ఇవ్వాలి

**వారధి న్యూస్, చేవెళ్ల:**ఉస్మానియా యూనివర్సిటీ ఎంబిఎ హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ బిజినెస్ మేనేజ్మెంట్ ప్రొఫెసర్ వై. జహంగీర్, విద్యార్థులు కొత్త నైపుణ్యాలను అందిపుచ్చుకునే దిశగా కృషి చేయాలని సూచించారు. మంగళవారం చిలుకూరు రెవెన్యూలోని అరిస్టాటిల్ పీజీ కళాశాలలో నిర్వహించిన నూతన ఎంబిఎ విద్యార్థుల ఓరియంటేషన్ కార్యక్రమంలో ఆయన పాల్గొని, ఆధునికత వైపు అడుగులు వేసే విద్యార్థుల ప్రాధాన్యతను వివరించారు.ఈ కార్యక్రమంలో కేజీ రెడ్డి కళాశాల ప్రిన్సిపాల్ డా. సత్యనారాయణ రెడ్డి ఎంబిఎ యొక్క అవశ్యకతను మరియు ఉద్యోగ అవకాశాల గురించి వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎల్. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, కళాశాల ఆవరణ విశిష్టత, విద్యార్థుల నడవడిక, తదితర విషయాలపై సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు మల్లారెడ్డి, రమేష్, రాజేందర్ రెడ్డి, నందకిశోర్, శ్వేత, దీపికా, మరియు ఇతరులు పాల్గొన్నారు.



# చట్టాలపై అవగాహన కలిగియుండాలి

- డిఫెన్స్ లీగల్ ఎడ్ కౌన్సిల్ జి. ఉత్తరయ్య

**వారధి న్యూస్,వనపర్తి:** జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా చిమనగుంటపల్లి గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో డిఫెన్స్ లీగల్ ఎడ్ కౌన్సిల్ జి. ఉత్తరయ్య మాట్లాడుతూ నిషేధ భూములు, లావుని పట్టా భూముల చట్టాలు మరియు మోటార్ వెహికల్స్ చట్టాలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు.తల్లిదండ్రులు తమ పిల్లలకు వాహనాలు ఇవ్వేటప్పుడు జాగ్రత్త వహించాలని సూచిస్తూ, వాహనాలతో చేసిన తప్పులు వారి భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపవచ్చని, క్రిమినల్ కేసులు నమోదైతే ప్రభుత్వ ఉద్యోగాలకు వారు అర్హులు కాకపోవచ్చని హెచ్చరించారు.డిఫెన్స్ కౌన్సిల్ శ్రీదేవి సైబర్ క్రైమ్స్ గురించి వివరించి, ఆన్‌లైన్ గేమ్స్ వల్ల యువతా తీవ్ర ఆర్థిక నష్టాలను ఎదుర్కొంటున్నారని, అలాంటి ప్రమాదాలను తప్పించుకోవాలని సూచించారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, అలాంటి వివాహాలు చేయకుండా ప్రజలు జాగ్రత్తగా ఉండాలని న్యాయవాదల సంఘం ఉపాధ్యక్షులు దేగల కృష్ణయ్య తెలిపారు.ఇలాంటి సమయంలో మహిళలు, బాలికలు, వృద్ధులు ఇబ్బందులు ఎదుర్కొంటే సఖి సెంటర్‌ను ఆశ్రయించాలని ప్రజలకు తెలియజేశారు. ఈ సదస్సులో న్యాయవాది నరేంద్రబాబు, ఏఎస్ఐ, గ్రామ ప్రజలు, లోకదాలత్ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామ పంచాయితీ లకు పక్కా భవన నిర్మాణాలు అభివృద్ధి కి నిదర్శనం

**జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్**

**వారధి న్యూస్ జగిత్యాల ప్రతినిధి :**ప్రతి గ్రామ పంచాయితీ కార్యాలయాలకు పక్కా భవన నిర్మాణాలు చేపట్టడం అభివృద్ధి కి నిదర్శనంగా నిలుస్తున్నాయని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు.మంగళవారం జగిత్యాల మండల హబ్సి పూర్,సంఘం పల్లి గ్రామాల్లో నూతననిర్మించిన గ్రామ పంచాయతీ భవనాలను ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ పథకాలు గ్రామ పంచాయతీ ల ద్వారా అందుతాయని తెలిపారు.ప్రభుత్వం చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాల అమలులో అధికారులు భాధ్యత తో పని చేయాలని సూచించారు.బీసీ కుల గణన అనంతరం స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతాయని,అంతవరకుస్పెషల్ ఆఫీసర్ పాలన సర్పంచ్ పాలన ను మరిపించేలా ఉండాలని అన్నారు.పల్లెల్లో



పారిశుద్యానికి పెద్ద పీట వేయాలనిఅన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధి కి కృషి చేస్తానని తెలిపారు.అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అనినూతన రేషన్ కార్డులు జారీ,సన్న బియ్యం పంపిణీ,రుణ మాఫీ అన్ని అమలు చేస్తామని తెలిపారు.రాష్ట్రంలో విద్య, వైద్యానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని అన్నారు.దసరా,బతుకమ్మ పండుగల ఏర్పాట్ల లో ఎలాంటి లోటు జరగకుండా అధికారులు చూడాలని అన్నారు.హబ్సి పూర్ గ్రామ పంచాయతీ స్థల దాత సుధాకర్ రెడ్డి ని ఎమ్మెల్యే సత్కరించారు.ఈ కార్యక్రమంలో ప్యాక్స్ ఛైర్మెన్ లు సందీప్ రావు,మహిపాల్ రెడ్డి,మాజీ సర్పంచ్ లు రాజేశ్వర రెడ్డి,మల్లమ్మ మల్లయ్య,మాజీ ఉప సర్పంచ్ రమేష్,అంజన్న,తహశీల్దార్ శ్రీనివాస్,డి ఇ మిలింద్,ఎం.పి.డి.ఓ రమాదేవి,ఎం.పి.ఓ రవి బాబు,మాజీ జడ్పీటీసీ ఎల్లారెడ్డి,మాజీ ఏ.ఎం.సి ఛైర్మెన్ దామోదర్ రావు,సురేందర్ రావు,కౌన్సిలర్ నారాయణ రెడ్డి,నాయకులుబాల ముకుందం,నక్కల రవీందర్ రెడ్డి,గడ్డం నారాయణ రెడ్డి,మోహన్ రెడ్డి,మహేశ్వర్ రావు,అంజన్న,భూమన్న,దామోదర్ రెడ్డి,చెరుకు జాన్,గొడిసెల గంగాధర్,రాజేశ్వర్ రెడ్డి,పరశురాం గౌడ్, చిర్ర నరేష్,రౌతు గంగాధర్,గాదెశ్రీనివాస్,మహేష్,సునీల్,శ్రీరామ్ భిక్షపతి,వంశీ మోహన్,తిరుపతి,సత్యనారాయణ రావు,మాజీ సర్పంచ్ లు,మాజీ ఎంపీటీసీ లు,మాజీ ఉప సర్పంచ్ లు,ప్రజా ప్రతినిదులు,నాయకులు,రైతులు, తదితరులు పాల్గొన్నారు.



# మానవత్వం చాటుకున్న లింగాల ఎస్సై జగన్మోహన్

**వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో:**సోమవారం సాయంత్రం ఐదు గంటల సమయంలో అచ్చంపేట నుంచి వస్తుండగా మార్గ మధ్యలో రామోజీ పల్లి గేట్ సమీపంలో అదుపుతప్పి గుర్తు తెలియని ఒక వ్యక్తి బైక్ పైనుంచి కింద పడి రక్తపు మడుగులో ఉండడం చూసి తక్షణమే స్పందించిన లింగాల ఎస్సై మంత్రి కొండా సురేఖ బందోబస్తులో విధులు నిర్వహించి అచ్చంపేట నుండి లింగాలకు వెళ్తున్న సమయంలో ఒక బైక్ మీద ఉన్న వ్యక్తి కింద పడి రక్తం మడుగులో కొట్టుకు ఉంటున్న సమయంలో108 అంబులెన్స్ కి కాల్ చేసి పిలిపించి న ఎస్ ఐ మరియు హోంగార్డు హుస్సేన్ స్వయంగా అంబులెన్స్ లో ఎక్కించి మెరుగైన వైద్య సేవలు అందించాలని వ్యక్తిని అచ్చంపేటకు తరలించారు. ఎస్సై జగన్మోహన్ దేవుడు అని చెప్పుకోవాలి రెండు మూడు రోజుల క్రితం శాంతిభద్రతల పరిరక్షణలో ఉత్తమ సేవలకు ఎస్ఐ జగన్మోహన్ బంగారు పతకాలు అందుకొని నేడు అదుపుతప్పి కింద పడ్డ గుర్తుతెలియని ఒక వ్యక్తిని రక్తపు మడుగులో చూసి చలించిపోయి 108 వైద్య సేవలు అందించే అంబులెన్స్ కి ఫోన్ చేసి మెరుగైన వైద్య సేవల కోసం అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.సమాజంలో పోలీసులు పాత్ర చాలా ముఖ్యమైనది ఒక వైపు తన కుటుంబాన్ని చూసుకుంటూ,ప్రజలకు రక్షణ కల్పిస్తున్నారు, పోలీస్ కమిషనర్ స్థాపించిన టాస్క్ ఫోర్స్ కు చెందిన సిబ్బంది అక్రమాలపై ఉక్కు పాదం మోపుతున్నారు. అంతేకాక వారి మానవత్వం కూడా చాటుకుంటున్నారు. ఎస్సై జగన్మోహన్ సేవల పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# సంస్థనాధీశులను కలిసిన రాచాల..

**వారధి న్యూస్, వనపర్తి:** వనపర్తి రాజావారు రాజా శ్రీకృష్ణదేవరావు, యువ రాజావారు ఆరుద్రదేవరావును బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలుసుకుని, రాజావారి ఆతిథ్యాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా, వనపర్తి జిల్లాకు సంబంధించిన పలు అంశాలపై వారు చర్చించారు. రాజావారిని కలిసిన వారిలో కావలి రాములు, సంపత్ కుమార్ రెడ్డి, గౌతమ్ శంకర్ గౌడ్, మ్యాదరి రాజు తదితరులు ఉన్నారు.



# జనగామలో నకిలీ పోలీసులు అరెస్ట్

**వారధి న్యూస్, జనగామ:**జనగామ జిల్లా కేంద్రంలో యశ్వంతాపూర్ వాగు వద్ద రాత్రి సమయంలో నకిలీ పోలీసులు క్రైమ్ బ్రాంచ్ అధికారులమని బెదిరించి వసూలు చేసిన సంఘటన సంచలనం సృష్టించింది. ఈ ఘటనపై ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జనగామ ఏసీపీ కొండం పార్థసారధి వివరాలు వెల్లడించారు.దేవర్పుల మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన బట్ట నితిన్ అనే వ్యక్తి తన స్నేహితుని చెల్లెలు ఫంక్షన్ నుండి తిరిగి వస్తుండగా, అదే గ్రామానికి చెందిన కాముని వినయ్, యామంగి మధు అనే వ్యక్తులు క్రైమ్ బ్రాంచ్ పోలీసులమని అభినయించి భయపెట్టి, వారి నుండి రూ.500 నగదు మరియు రూ.800 విలువైన ఫోన్ పే ద్వారా వసూలు చేసినట్లు తెలుస్తోంది.బాధితులు పోలీసులను ఆశ్రయించడంతో, వెంటనే నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు ఏసీపీ పార్థసారధి తెలిపారు. ఈ సమావేశంలో సీఐ దామోదర్ రెడ్డి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# వరద బాధితుల సహాయంగా 5 లక్షల రూపాయల చెక్కు అందజేసిన తుంగతుర్తి ఎమ్మెల్యే

**వారధి న్యూస్, అడ్డగూడూర్ (యాదాద్రి ):**తుంగతుర్తి నియోజకవర్గంలోని అడ్డగూడూర్ మండల పరిధిలోని మనయి కుంట గ్రామంలో ఇటీవల కురిసిన వర్షాల కారణంగా మూసి కాలువలో పడి మరణించిన బోడ అవిలమ్మ గారి కుటుంబానికి, వరద బాధితుల సహాయంగా 5 లక్షల రూపాయల చెక్కును తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ గారు మంగళవారం అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పోలేబోయిన లింగయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, మండల నాయకులు, గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



# సిద్దిపేటలో ఘనంగా బతుకమ్మ పండుగ

**వారధి న్యూస్, సిద్దిపేట:**ప్రకృతిలో లభించే ఆకులు, పూలతో పూజించే పండగ బతుకమ్మ పండుగ అని సిద్దిపేట శాసనసభ్యులు హరీష్ రావు సతీమణి శ్రీనిత మరియు మాజీ జెడ్పీ చైర్ పర్సన్ రోజా రాధాకృష్ణ శర్మ తెలిపారు. ఆడపడుచులకు బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలుపుతూ, దేశంలో తెలంగాణలోనే ప్రత్యేకంగా జరుపుకునే పండుగగా బతుకమ్మ పండుగ ప్రాముఖ్యతను వివరించారు.సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండల కేంద్రంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించబడాయి. రోజూ ఒత్తిడితో పనిచేస్తున్నప్పటికీ, ఈ పండుగ రోజు ఆ ఒత్తిడి లేకుండా బతుకమ్మ ఆడుకోవడం సంతోషంగా ఉందని ఆమె తెలిపారు. మహిళలు తెచ్చిన తిరొక్క పువ్వులతో అందంగా బతుకమ్మ పేర్చడం సంస్కృతి సంప్రదాయాలకు మద్దతుగా నిలిచిందని, ఈ సంప్రదాయాలకు ఆడపడుచులు ఎంతగానో విలువ ఇస్తారని తెలిపారు.



# ప్రేమ, పెళ్లి అంటూ బాలలు మోసపోవద్దు

- జిల్లాలో అధికారులు విధిగా అవగాహన కల్పించాలి
- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్

**వారధి న్యూస్, వనపర్తి:**వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ గ ఆధ్వర్యంలో, జిల్లా పోలీస్ కార్యాలయంలో బాలల హక్కుల పరిరక్షణపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు అపర్ణ ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులు, విద్యార్థినులు, మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ: నేటి యువత, ప్రేమ పేరుతో మోసపడి, ఆత్మహత్యలకు పాల్పడడం, లేదా సోషల్ మీడియా వలన భవిష్యత్తును నాశనం చేసుకోవడం గమనించదగ్గ విషయమని తెలిపారు. విద్యార్థులు ప్రేమలో పడకుండా తమ విద్యకు మాత్రమే ప్రాధాన్యం ఇవ్వాలని, సెల్ ఫోన్ వినియోగాన్ని తగ్గించుకోవాలని సూచించారు. విద్యా దశలో ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకుని, భవిష్యత్తులో సమాజంలో గొప్ప స్థితిలో నిలబడేలా విద్యార్థులు కృషి చేయాలని ఉద్బోధించారు.అపర్ణ మాట్లాడుతూ: పిల్లలు ప్రేమను, ఆకర్షణను తేడా చేసుకోవడంలో విఫలమవుతారని, అనుభవజ్ఞత లేక తాత్కాలిక నిర్ణయాలు తీసుకుంటున్నారని తెలియజేశారు. చిన్న వయసులో తీసుకున్న తొందరపాటు నిర్ణయాలు వారి బంగారు భవిష్యత్తును నాశనం చేయవచ్చని హెచ్చరించారు.జిల్లాలోని అధికారులు, కళాశాలలు, స్కూళ్లలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ఈ సమస్యను తగ్గించేందుకు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు, డిఎస్పి క్రిష్ణ కిషోర్, శ్రామిక వికాస్ కేంద్రం లక్ష్మణ్ రావు, వనపర్తి సిఐ నాగభూషణ్ రావు, కొత్తకోట సీఐ రాంబాబు, ఇతర పోలీస్ అధికారులు, మరియు సీఐడబ్ల్యూసి సభ్యులు పాల్గొన్నారు.



# మర్పడగలో ప్రత్యేక పూజలు చేసిన ఎంపీ రఘునందన్ రావు

**వారధి న్యూస్, కొండపాక:**కొండపాక మండలంలోని మర్పడగలో విజయదుర్గ సమేత సంతాన మల్లికార్జున స్వామి క్షేత్రంలో మంగళవారం మెదక్ ఎంపీ రఘునందన్ రావు పూజలు నిర్వహించారు. డాక్టర్ చెప్పేల హరినాథ్ శర్మ నేతృత్వంలో వేద పండితులు ఎంపీ గారిని ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.ఎంపీ రఘునందన్ రావు సంతాన మల్లికార్జున స్వామికి మరియు విజయ దుర్గ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా, క్షేత్ర నిర్వాహకులు ఎంపీకి ఆలయ మర్యాదలతో సత్కారం చేసి జ్ఞాపికను బహుకరించారు.

www.varadhinews.com
విశ్వ వారధి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
జనరల్ న్యూస్

# సుత్తెతో కోట్టి భార్యను హత్య చేసిన భర్త



వారధి న్యూస్, గండిపేట్ : భార్యను సుత్తెతో కోట్టి భర్త హత్య చేసిన సంఘటన నార్సింగి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హైదర్షాకోట్‌లో శ్రీనివాస్‌సాగర్, ఎస్.కష్ణవేణి(32) భార్యభర్తలు. వీరికి 12 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి ఒక కుమారుడు, ఒక కుమార్తె సంతానం. మంగళవారం తెల్లవారుజామున 4 గంటల ప్రాంతంలో భార్య కష్ణవేణి సుత్తెతో కట్టి హత్య చేశాడు. అనంతరం పిల్లలను తీసుకోని నార్సింగి పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి నిందితుడు శ్రీనివాస్ లొంగిపోయాడు. భార్యను హత్య చేసినట్లు పోలీసులకు తెలపడంతో వారు సంఘటన స్థలానికి చేరుకోని పంచనామా నిర్వహించి మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ఉస్మానియా మార్చరీకి తరలించారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## నేటి స్నేహం ..!!

భూతద్దపు అంచుల నుండి
అగాధంలోకి తొంగిచూడాలి
పువ్వుల్ని విరబూసిన
నేటి స్నేహపు చెట్టు వేర్లు
ఎక్కడెక్కడ పాతుకుపోయాయో

చిరునవ్వుల వెనకాల వున్న
ఆ చీకట్లోకి తొంగి చూడాలి
అక్కడ తచ్చాడుతున్న లక్షణాలు
తన తలపుల్ని లోలోపల
ఎన్ని రకాలుగా వెలిగిస్తున్నాయో

ఆ ఆప్యాయతల్ని
ఒక్కసారి తడిమి చూడాలి
బంధాలను సైతం వెలేసే
మాధుర్యంలో మునిగిన మనిషికి
శ్వాస ఆడుతున్నదో లేదో

జత ముడివేసిన చేతుల
మెలికల్ని పరీక్షించాలి
కట్టిపడేసిన ఆత్మీయ చెలిమిలో
ఆ మనసును ఎందుకు బంధించిందో
కరిగిపోతున్న కొవ్వొత్తిని అడగాలి
విరిగిపడుతున్న మైనం ముక్కలు

నిన్ను నమ్మి స్నేహం చేసినందుకు
ఎందుకు కరిగి వొరిగిపోతున్నాయని

రక్తం పంచిన జన్మను అడగాలి
ఆజన్మాంతం రుణపడాల్సిన
ఆ మానవ నైజం ఇప్పుడు
ఆ చెలిమితో జతకట్టి
నిన్ను ఎందుకు నెట్టివేసిందని
ఒక్కసారి
అవసరాలను తట్టి లేపు
ఎక్కాలను ఒప్పచెబుతాయి
నీ స్నేహపు శేషం
ఎంత మిగిలిందో..!!



- నరెద్దుల రాజారెడ్డి
సెల్ : 9666016636

# 2029లో అధికారం మాదే..

- బీజేపీ, కాంగ్రెస్ మేజిక్ ఫిగర్‌కు దూరం
- రెండు రాష్ట్రాల ఫలితాలు స్పష్టం చేస్తున్నది ఇదే
- కేంద్రంలోనూ ప్రాంతీయ పార్టీలదే హవా
- హర్యానా, జమ్ముకశ్మీర్‌ఎన్నికల ఫలితాలపై కేటీఆర్‌ట్వీట్



**వారధి, స్టేట్ బ్యూరో:**
2029లో జాతీయ పార్టీలైన బీజేపీ, కాంగ్రెస్ రెండు మేజిక్ ఫిగర్‌కు దూరంగా ఉండబోతున్నాయని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. హర్యానా, జమ్ముకశ్మీర్ ఎన్నికల ఫలితాలపై ఆయన ఎక్స్ వేదికగా స్పందించారు. ఇవాళ్టి ఎన్నికల ఫలితాల నుంచి కొన్ని విషయాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని మహారాష్ట్ర, ఝూర్ఖండ్, ఢిల్లీ ఎన్నికల తర్వాత కూడా ఇదే పరిస్థితి ఉంటుందని అనిపిస్తోందని పేర్కొన్నారు. బలమైన ప్రాంతీయ పార్టీలు తదుపరి కేంద్ర ప్రభుత్వ ఏర్పాటులో కీలకం అవుతాయని కేటీఆర్ పేర్కొన్నారు.
దశాబ్దం, అంతకంటే ఎక్కువ కాలం ఈ పరిస్థితి కొనసాగే అవకాశం ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఐదు గ్యారెంటీలతో కర్ణాటకలో, పది హామీలతో హిమాచల్ ప్రదేశ్‌లో, ఆరు గ్యారంటీలతో తెలంగాణలో ప్రజలను మోసగించిందని ఆరోపించారు. కానీ హర్యానా ప్రజలు అవి అబద్ధపు ప్రచారమని గ్రహించారని కేటీఆర్ వివరించారు. హామీలు ఇచ్చి అమలు చేయకపోవడం వినాశకానికి దారి తీస్తోందని కాంగ్రెస్‌కు అర్థమై ఉంటుందని కేటీఆర్ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.

**బుల్డోజర్ రాజ్ అంటే ఇలాంటి ఫలితాలే**
కాంగ్రెస్‌తో హోరాహోరీగా ఉన్న రాష్ట్రాల్లోనే బీజేపీ గెలుస్తోందని, ఆ పార్టీ ఓటమికి రాహుల్ గాంధీ బలహీనమైన నాయకత్వం కూడా ఓ ప్రధాన కారణమని కేటీఆర్ ఆరోపించారు. బీజేపీని ఢీకొని నిలువరించే శక్తి కేవలం ప్రాంతీయ పార్టీలకు మాత్రమే ఉందన్న విషయం ఇప్పటికే అనేక రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికలను చూస్తే అర్థమవుతోందని తెలిపారు. ప్రజలంతా ప్రాంతీయ పార్టీలకు మద్దతు తెలపాల్సిన అవసరం ఉందని కేటీఆర్ అన్నారు. హర్యానాలో కాంగ్రెస్ ఓటమితోనైనా రాహుల్ గాంధీ బుద్ధి తెచ్చుకోవాలని సూచించారు. బుల్డోజర్ రాజ్, పార్టీ ఫిరాయింపులు, రాజ్యాంగ పరిరక్షణ పేరుతో రాహుల్ గాంధీ చేసిన డ్రామాలకు హర్యానా ప్రజలు తగిన బుద్ధి చెప్పారని పేర్కొన్నారు.

# మెషీన్ లెర్నింగ్‌కు ఫిజిక్స్‌లో నోబెల్

**అమెరికన్ శాస్త్రవేత్తలను వరించిన అదృష్టం**
**మెషీన్ లెర్నింగ్ విత్ ఆర్టిఫీషియల్‌లో అద్భుత కృషి**

**వారధి న్యూస్, న్యూఢిల్లీ:**
ఈ ఏడాది భౌతిక శాస్త్రంలో నోబెల్ పురస్కారం జాన్ జె.హాప్‌ఫీల్డ్, జెఫ్రీ ఈ.హింటన్‌ను వరించింది. మెషీన్ లెర్నింగ్ విత్ ఆర్టిఫీషియల్ న్యూరల్ నెట్‌వర్క్ ఆవిష్కరణ కోసం వీరిరువురూ చేసిన కృషికి గాను ఈ పురస్కారం ప్రకటిస్తున్నట్లు రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ మంగళవారం ప్రకటించింది.
హాప్‌ఫీల్డ్ ప్రిన్స్‌టన్ యూనివర్సిటీలో తన పరిశోధనలు చేయగా, హింటన్ టొరంటో విశ్వవిద్యాలయంలో రీసెర్చ్ చేశారు. వీరు మెషీన్ లెర్నింగ్‌లో విశేషమైన కృషి చేశారు. వీరికి నోబెల్ ప్రైజ్ కింద 11 మిలియన్ స్వీడిష్ క్రోనార్‌లు (1 మిలియన్ అమెరికన్ డాలర్ల) అందిస్తారు. 1901 నుంచి ఇప్పటి వరకు మొత్తం 117 సార్లు ఈ పురస్కారాన్ని ప్రకటించగా, 224 మంది దీనిని స్వీకరించారు.

**గతేడాది ముచ్చటగా ముగ్గురు**
గతేడాది భౌతిక శాస్త్రంలో నోబెల్ పురస్కారం ముగ్గురిని వరించింది. అమెరికాకు చెందిన పెర్రీ అగోస్టిని, జర్మనీకి చెందిన ఫెరెన్స్ క్రౌజ్, స్వీడన్‌కు చెందిన అన్నె ఎల్ హ్యులియర్‌కు భౌతిక శాస్త్రంలో నోబెల్ ప్రకటించారు. పరమాణువుల్లోని ఎలక్ట్రాన్ డైనమిక్స్‌ను అధ్యయనం చేసేందుకు, కాంతి తరంగాల ఆటోసెకండ్ పల్స్‌ను ఉత్పత్తి చేసే పరిశోధనలకుగాను వీరికి నోబెల్ పురస్కారాన్ని అందజేసినట్లు రాయల్ స్వీడిష్ అకాడమీ వెల్లడించింది.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

- తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



**వారధి న్యూస్, వికారాబాద్:** తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మంగళవారం మాతా శిశు ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి, వైద్య సేవల గురించి పలు ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన, వైద్యులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు.ఎమ్మెల్యే ఆసుపత్రిలోని వార్డులను పరిశీలించారు, వైద్యుల పనితీరు, హాజరు పట్టికలు ఆవశ్యకంగా పరిశీలించారు. రోగుల నుంచి సమస్యలను అడిగి తెలుసుకుని, నేరుగా వారి నాటకాలను వినిపించారు.అయితే, రాత్రి సమయంలో వైద్యులకు అవసరమైన పోలీస్ సిబ్బందిని నియమించాలని డాక్టర్ కోరినప్పటికీ, ఎమ్మెల్యే వెంటనే స్పందించి జిల్లా ఎస్పీతో మాట్లాడారు.వైద్య సేవలలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అధికారులు మరియు వైద్య సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉండి సేవలందించేందుకు కృషి చేయాలన్నారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ, "గతంలో కంటే మెరుగైన వైద్య సదుపాయాలను అందించేందుకు తగిన ఏర్పాట్లు చేశాం. ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల సేవాభావంతో మెలగాలి" అన్నారు.అంతేకాకుండా, ఆసుపత్రిలో పారిశుధ్యం మరియు పరిశుభ్రతను పాటించడంలో సిబ్బంది నిర్లక్ష్యంగా ఉన్నారని, ఫిర్యాదులు అందుతున్నాయని పేర్కొన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న పరిమళ్, డీఎస్పీ బాలకృష్ణారెడ్డి, మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి, కౌన్సిలర్లు ప్రభాకర్ గౌడ్, రాము, మాజీ జడ్పీటిసి థారసింగ్, సూపరింటెండెంట్ డాక్టర్ రవిశంకర్, డిహెచ్ఓ ప్రదీప్ కుమార్, రామో డాక్టర్ అనిల్ కుమార్, ఆయా శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కాంట్రాక్టర్స్ కి ప్రాధాన్యత క్రమంలో బిల్లులు వెంటనే విడుదల చేయాలి" అని డిమాండ్ చేశారు

- మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శ

**వారధి న్యూస్, సిద్దిపేట:** మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు, కాంగ్రెస్ ప్రభుత్వం చేర్పించిన నిరుద్యోగులకు జీతాలు ఇవ్వకపోవడం, పండుగ పూట రేవంత్ రెడ్డి పస్తులు పెడుతున్నారని విమర్శించారు. జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజలందరికీ బతుకమ్మ మరియు దసరా పండగ శుభాకాంక్షలు తెలిపారు.బతుకమ్మ మరియు దసరా పండగలు ఆనందంగా జరుపుకోవాల్సిన పండగలు కావాలని చెప్పారు. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆశాలు, ఆంగన్ వాడిలు, పార్ట్ టైం లెక్చరర్ లకు పండగ పూట పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఉందని ఆయన తెలిపారు.హరిశ్ రావు మాట్లాడుతూ, "ఒకటవ తేదీన జీతాలు ఇస్తున్నమన్న ప్రభుత్వం ఆచరణలో జరగడం లేదని మండిపడ్డారు. పోలీసులకు పది నెలల సరెండర్ లివ్ డబ్బులు ఇవ్వలేదని, ప్రతి నెల హోం గార్డ్ జీతాలు ఆలస్యంగా వస్తున్నాయి" అన్నారు.మధ్యాహ్న భోజన కార్మికులకు మార్చ్ నెల నుండి వేతనాలు రాక ఇబ్బంది పడుతున్నారని, గాంధీ మరియు ఉస్మానియా ఔట్ సోర్సింగ్ సిబ్బందికి ఇప్పటికి జీతాలు రాలేదని విమర్శించారు.ఈ పరిస్థితిలో, పండగ పూట జీతాలు ఇవ్వకుండా ఉద్యోగుల ఉసురు పోసుకుంటుందని ఆరోపించారు. జూన్ నుండి సెప్టెంబర్ వరకు కేవలం మూడు నెలల పెన్షన్ మాత్రమే వేశారని, మిగతా రెండు నెలల పెన్షన్ ఇప్పటికి అందలేదని చెప్పారు."మూసి కోసం లక్ష యాభై వేలు కోట్లు ఖర్చు పెడతామని అంటున్నారు, కానీ రెండు వేల పెన్షన్ ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు," అని ఆయన వెల్లడించారు. వృద్ధుల మరియు వితంతుల పట్ల వివక్ష ఎందుకు ఉందని ప్రశ్నించారు.మరోవైపు, గత ఏడాది దసరా సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను నమ్మి యువత ఓటు వేయాలని గ్రామాల్లో ప్రచారం చేస్తున్నారని తెలిపారు.మహిళలపై, విద్యార్థులపై ఉన్న కష్టాలను, ప్రభుత్వ ఆసుపత్రులలో అవసరమైన మందులు లభించకపోవడం, విద్యార్థులు నీళ్ల చారుతో అన్నం తినాల్సి రావడం వంటి అంశాలపై కూడా ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు.సంక్షిప్తంగా, "ప్రభుత్వాలు ఇప్పుడు ప్రజలకు పండుగ సమయంలో జీతాలు, పంచాయతీ సెక్రటరీల బిల్లులు, చిన్న ఉద్యోగుల జీతాలు, చిన్న కాంట్రాక్టర్స్ కి ప్రాధాన్యత క్రమంలో బిల్లులు వెంటనే విడుదల చేయాలి" అని డిమాండ్ చేశారు.



# మానవత్వాన్ని చాటుకున్న బాల్య స్నేహితులు

**వారధి న్యూస్, మోత్కూరు:** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలంలోని వెల్దేవి గ్రామానికి చెందిన పిల్లి సతీష్ అనారోగ్యంతో గత నెల 30వ తేదీన దురదృష్టవశాత్తు మరణించారు. ఈ బాధాకర సంఘటనతో, సతీష్ యొక్క బాల్య స్నేహితులు ముందుకు వచ్చి మానవత్వాన్ని ప్రదర్శించారు.గురుకుల పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు సతీష్ కుటుంబానికి అండగా నిలబడి 26 వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఇది ఒక వాక్యం కాదు, మానవత్వాన్ని ప్రతిబింబించే అద్భుతమైన ఉదాహరణ.అలాగే, మోత్కూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థులు కూడా వారి పంక్తిలో చేరి ఎనిమిది వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సంఘటన ప్రదర్శించిన మానవతా విలువలు నిజంగా అందరికీ ప్రేరణగా నిలుస్తాయి.సతీష్ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని బాల్య మిత్రులు వారికి ధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో గురుకుల పూర్వ విద్యార్థులు బాలెంల అవినాష్, ఉప్పుల శాంతి కుమార్, చిప్పలపల్లి వంశీ కుమార్, కందుకూరి దినేష్, మంగలపల్లి భూపాల్ మరియు మోత్కూర్ ప్రభుత్వ కళాశాల పూర్వ విద్యార్థులు సందీప్, అశోక్, వంశీ వంటి వారు పాల్గొన్నారు.



# ప్రజలలో చైతన్యాన్ని పెంపొందించాలి

**జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు రాజేశ్వర్**

**వారధి న్యూస్, మెదక్:** జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు రాజేశ్వర్ ఆధ్వర్యంలో మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డిలను కలిశారు. ఇటీవల మెదక్ జిల్లాలో జరిగిన కొన్ని దాడులు మూఢ నమ్మకాలతో సంబంధం ఉన్నాయని, దీనిపై ప్రజలను చైతన్యవంతులు చేయడానికి ప్రభుత్వ స్థాయి మరియు సమాజం ఒకటి కావాలని రాజేశ్వర్ పేర్కొన్నారు.జిల్లా ఎస్పీ డి. ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, "మూఢ నమ్మకాలను ఎదుర్కొని సామాన్య ప్రజలను చైతన్యవంతుల్ని చేయడం అవసరమైంది. శాస్త్రీయ ఆలోచనను ప్రోత్సహించే కార్యక్రమాలు చేపట్టాలి" అని అన్నారు.ఈ కార్యక్రమం ద్వారా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధిగమించడానికి శాస్త్రీయ విజ్ఞానాన్ని సమాజంలో విస్తరించాలని ఎస్పీ సూచించారు. ప్రజలకు సైన్స్ యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడం, అలాగే మూఢ నమ్మకాలను పోగొట్టడం లక్ష్యంగా పెట్టుకున్నారు. జన విజ్ఞాన వేదిక ద్వారా జిల్లాలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ఈ కార్యక్రమాలు మూఢ నమ్మకాలను పారద్రోలడంలో సహాయపడతాయని భావించారు. కుల పెద్దలు, గ్రామ పెద్దలు, కళా జాత బృందాలతో కలిసి సమన్వయం చేసుకుని ప్రజలను చైతన్యవంతులు చేయడానికి ప్రభుత్వ యంత్రాంగం మరియు సమాజం కలిసి పనిచేయాలని సూచించారు.ఈ సమావేశంలో జేవీవీ రాష్ట్ర కార్యదర్శి యన్. వెంకట రమణ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు వర ప్రసాద్, మహేందర్, జిల్లా కార్యదర్శి దేవుల, మరియు మహిళా నాయకురాలు చలమల పద్మ తదితరులు పాల్గొన్నారు.



# హిజ్రాల కు పోలీసులు కౌన్సెలింగ్

**వారధి న్యూస్, జగిత్యాల:** మల్యాల మండలం, కొండగట్టు పరిసర ప్రాంతాల్లో సంచరిస్తున్న హిజ్రాలను మల్యాల ఎస్సై నరేష్ కౌన్సిలింగ్ చేశారు. ఈ కౌన్సెలింగ్ ద్వారా ప్రజలకు, యాత్రికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో, హిజ్రలకు బలవంతపు వసూళ్లు చేయరాదని పోలీసులు స్పష్టం చేశారు.పోలీసుల ఈ చర్య సామాజిక సమానత్వాన్ని ప్రోత్సహించడమే కాకుండా, ప్రజల భద్రతను కాపాడేందుకు, ఇతరులకు ఇబ్బందులు కలిగించే ప్రవర్తనలను నివారించడంలో కీలకమైనది. హిజ్రా సమూహాలు ఈ సూచనలను గమనించి, సమాజంలో మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించడానికి సహకరించాలని పోలీసులు కోరారు.



# రాష్ట్రంలో కులవృత్తులకు మంచి రోజులు...

- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**వారధి న్యూస్, పాలేరు:** దీనిని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఉచితంగా చేప పిల్లలను అనేక చెరువులలో కుంటలలో విడుదల చేస్తున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మంగళవారం పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలంలో ఆయన పర్యటించి, ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వ విజయ్ బాబు, తెలంగాణ ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ తో కలిసి పాలేరు జలాశయంలో చేప పిల్లలను విడుదల చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, "ఇందిరమ్మ రాజ్యంలో ప్రభుత్వానికి లక్ష్యం పేదల ముఖంలో నవ్వు చూడడం. కులవృత్తులను ప్రోత్సహించేందుకు చేప పిల్లలు విడుదల చేస్తూ, మత్స్యకారుల సంక్షేమానికి కృషి చేస్తున్నాం" అని పేర్కొన్నారు.ప్రభుత్వం చేప పిల్లలతో పాటు 6 లక్షల రొయ్యలు కూడా విడుదల చేయాలని నిర్ణయించింది. సెప్టెంబర్ మొదటి వారంలో వచ్చిన వరదల్లో మత్స్యకారులు వినియోగించే వలలు, తెప్పలు కొట్టుకొని పోయాయని, వరదల వల్ల నష్టం జరిగిన వారికి త్వరలోనే ప్రభుత్వం తరపున ఆదుకుంటామని ఆయన తెలిపారు.అంతేకాక, మంత్రివర్యులు రేకుల షెడ్డులో చేప పిల్లలు అమ్ముతున్నారని, హైవే పక్కన షాప్ పెట్టుకునేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయడానికి కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి, అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, మరియు మత్స్య శాఖ అధికారులు పాల్గొన్నారు.ఈ చర్యలు మత్స్యకారుల ఆర్థిక స్థితిని మెరుగుపరచడం, కులవృత్తుల అభివృద్ధిని ప్రోత్సహించడం ద్వారా ప్రాంతీయ అభివృద్ధికి దారితీస్తాయని ఆశిస్తున్నారు.



# కళాకారులకు అరుదైన గౌరవం

- జాతీయ పురస్కారం అందించిన ఉత్సవం

**వారధి న్యూస్, సూర్యాపేట:** సూర్యాపేట జిల్లాలో జరిగిన సమావేశంలో తెలంగాణ సాయుధ ప్రజా కవి, యుద్ధగీతి సుద్దాల హనుమంతు జానకమ్మ జాతీయ పురస్కార అవార్డును పాడు పాటల పెద్దన్న, అరుణోదయ నాగన్నకు అందించడం కళాకారులకు గొప్ప గౌరవమని తెలంగాణ సంస్కృతిక సారథి జిల్లా ప్రధాన కార్యదర్శి గంట బిక్షపతి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "అరుణోదయ నాగన్న 50 సంవత్సరాలుగా పాటలను అంకితభావంతో సమాజానికి అందించారు. ఆయన నిజాయితీని నెరవేరుస్తూ, పేదరికంలో పుట్టి రాజీపడని వ్యక్తి" అని గుర్తించారు. "అరుణోదయ నాగన్న, పేదలకు ఆశయాన్ని కల్పించిన గొప్ప కళాకారుడు" అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో జానపద జిల్లా ప్రధాన కార్యదర్శి వీరు నాయుడు, కళాకారులు కుందమళ్ళ నాగలక్ష్మి, సేగ్గం రామలింగమ్మ, బోఇళ్ల వెంకటమ్మ, అనిల్, సాయి చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్‌లోనే లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన ఏఎస్ఐ



**వారధి న్యూస్, మేడ్చల్ :** మేడ్చల్ పోలీస్ స్టేషన్‌లో అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ (ఏఎస్ఐ) మధు సూదన్ రావు, రూ. 50,000 లంచం డిమాండ్ చేసి స్వీకరిస్తున్న సమయంలో ఆంధ్ర ప్రదేశ్ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు పట్టుబడ్డాడు. ఫిర్యాదుదారు నుంచి బలవంతపు చర్యలు తీసుకోకుండా ఉండటానికి లంచం డిమాండ్ చేసినట్లు ఏసీబీ అధికారులు వెల్లడించారు.

విశ్వ వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com



# ఫైనల్ షెడ్యూల్ షూటింగ్ లో ఓదెల 2



తమన్నా భాటియా, మధు క్రియేషన్స్, సంపత్ నంది టీమ్‌వర్క్ కొలాబరేషన్ లో హైలీ యాంటిసిపేటెడ్ సీక్వెల్ 'ఓదెల 2' లో మునుపెన్నడూ చూడని పాత్రలో మెస్మరైజ్ చేయడానికి రెడీగా వున్నారు. 2021 బ్లాక్‌బస్టర్ హిట్ 'ఒదెల రైల్వే స్టేషన్'కి సీక్వెల్ గా వస్తున్న ఈ మూవీని అశోక్ తేజ డైరెక్టర్ చేస్తున్నారు. ఇప్పటికే ఫస్ట్‌లుక్, పోస్టర్, బీహైండ్ ది స్క్రీన్ కంటెంట్‌తో సంచలనం సృష్టించింది. తన కెరీర్‌లో తొలిసారిగా తమన్నా ఈ సినిమాలో శివశక్తి (నాగ సాధు) పాత్రలో నటిస్తోంది. ఓదెల2 చివరి షెడ్యూల్ ఓదెల విలేజ్ లో జరుగుతోంది. మహాదేవుని ఆశీస్సులతో కాశీలో ప్రారంభమైన ఈ థ్రిల్లింగ్ సీక్వెల్ ఇప్పుడు ఓదెల మల్లన్న క్షేత్రంలో చిత్రీకరణ జరుగుతోంది. టీం ఐకానిక్ ఓదెల మల్లన్న ఆలయం, గ్రామంలోని అందమైన ప్రదేశాలలో కీలక సన్నివేశాలను షూట్ చేస్తోంది. తమన్నా, మురళీ శర్మ, హెబ్బా పటేల్, యువ, ఇతర నటీనటులు చిత్రీకరణలో పాల్గొంటున్నారు. తమన్నా మొదటి సారి ఓదెల విలేజ్ లో షూటింగ్ చేస్తున్నారు. ఈ చివరి షెడ్యూల్‌ను రూపొందించడానికి సహకరించిన ఓదెల గ్రామస్తులకు మేకర్స్ కృతజ్ఞతలు తెలిపారు. సంపత్ నంది సూపర్ విజన్ లో ఓదెల 2 ఎమోషనల్ డెప్త్, అడ్రినలిన్-పంపింగ్ యాక్షన్‌తో నిండిన గ్రేట్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ఇవ్వనుంది.



# స్వాగ్‌లో డ్యూయల్ రోల్ లో రీతు వర్మ పర్ ఫార్మెన్స్

అందం, ప్రతిభ గల అతి తక్కువ మంది తెలుగు హీరోయిన్స్ లో ఒకరు రీతు వర్మ. ఆమె తన రీసెంట్ రిలీజ్ "స్వాగ్" తో మరోసారి ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటోంది. ఈ సినిమాలో ద్విపాత్రాభినయం చేసి తన నటనతో మెప్పిస్తోంది రీతు వర్మ. పురుషాధిక్యాన్ని వ్యతిరేకించే వింజామర వంశ మహారాణి రుక్మిణీ దేవి, అన్యాయాన్ని ఎదిరించే సివిల్ ఇంజినీర్ అనుభూతి పాత్రల్లో రీతు వర్మ సూపర్బ్ పర్ ఫార్మెన్స్ చేసింది. స్వాగ్ సినిమా గురించి మాట్లాడేవారు రీతు వర్మ పర్ ఫార్మెన్స్ గురించి తప్పక చెబుతున్నారు. రీతు వర్మ నటన హైలైట్ గా నిలుస్తోందనే ప్రశంసలు వస్తున్నాయి. స్వాగ్ సినిమాలోని క్యారెక్టర్స్ ను ఛాలెంజింగ్ తీసుకుని నటించింది రీతు వర్మ. ప్రస్తుతం రీతు వర్మ తెలుగుతో పాటు తమిళంలోనూ పలు ఇంట్రెస్టింగ్ ప్రాజెక్ట్స్ చేస్తోంది. హాట్ స్టార్ కోసం ఓ వెబ్ సిరీస్ లో నటిస్తోంది. రీతు వర్మకు ఈ సిరీస్ డిజిటల్ ఎంట్రీ కానుంది.

# 'అఘతియా' ఫస్ట్ లుక్ రిలీజ్



అనేక బ్లాక్ బస్టర్ హిట్‌లను నిర్మించిన వేల్స్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ డా. ఇషారి కె. గణేష్ ఇప్పుడు అనీష్ దేవ్ నేతృత్వంలోనిWAM ఇండియాస్ తో కలిసి జీవా, యాక్షన్ కింగ్ అర్జున్ ప్రధాన పాత్రలో పాన్ ఇండియా ప్రాజెక్ట్ 'అఘతియా' మూవీని నిర్మిస్తున్నారు. రాశి ఖన్నాతో పాటు యూరోపియన్ నటి మటిల్డా & అమెరికన్ నటుడు ఎడ్వర్డ్ సోనెన్‌బ్లిక్ కీలక పాత్రలను పోషించారు. ప్రొడక్షన్ హౌస్‌లు తమ అప్ కమింగ్ "అఘతియా" ఫస్ట్‌లుక్‌ను రిలీజ్ చేశారు. లీడ్ యాక్టర్స్, వారి ఇంటెన్స్ ఫేస్ లతో ఉన్న ఫస్ట్ లుక్ పోస్టర్ అదిరిపోయింది. ఈ పోస్టర్ 'అఘతియా' మునుపెన్నడూ లేని సినిమా అనుభూతిని అందిస్తుందని సూచిస్తుంది. ప్రముఖ హాస్యనటులు యోగి బాబు, VTV గణేష్, మొట్టా రాజేంద్రన్ & రెడిన్ కింగ్స్లీ ముఖ్యమైన పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి రచన, దర్శకత్వం ప్రముఖ లిరిక్ రైటర్ పా. విజయ్. దీపక్ కుమార్ పతి సినిమాటోగ్రఫీని, శాన్ లోకేష్ ఎడిటింగ్‌ను పర్యవేక్షిస్తున్నారు. భారీ స్థాయిలో నిర్మించిన "అఘతియా" ఎంటర్ టైన్మెంట్ ఎలిమెంట్స్ తో కూడిన ఫాంటసీ థ్రిల్లర్. ఈ పాన్-ఇండియా చిత్రం తమిళం, తెలుగు, హిందీ భాషల్లో ఏకకాలంలో విడుదల కానుంది. సినిమా కోర్ థీమ్ జీవా, యాక్షన్ కింగ్ అర్జున్ మధ్య బాండింగ్ చుట్టూ వుంటుంది. ఇందులో రాశి ఖన్నా, మటిల్డా నటించిన ఫాంటసీ సన్నివేశాలు రివర్టింగ్ స్క్రీన్‌ప్లేలో ఉండబోతున్నాయి. ఈ సినిమాలో దాదాపు 90 నిమిషాల పాటు అద్భుతమైన CG విజువల్స్ అలరించబోతున్నాయి. ఈ ప్రాజెక్ట్‌కి యువన్ శంకర్ రాజా సంగీతం సమకూరుస్తున్నారు. ఈ చిత్రం గురించి దర్శకుడు పా.విజయ్ మాట్లాడుతూ.. "అఘతియా హ్యూమన్ ఎమోషన్స్ తో ఫాంటసీని బ్లెండ్ చేసిన డ్రీమ్ ప్రాజెక్ట్. ఇది మ్యాజిక్ గురించి మాత్రమే కాదు, పాత్రల మధ్య బాండింగ్ గురించి, తెలియని ప్రపంచం గుండా వారి జర్నీని ఆవిష్కరించే అద్భుత చిత్రీకరణ. ప్రేక్షకులకు గొప్ప సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ని అందించబోతోంది' అన్నారు.